16 పేజీలు సంపుటి 6 సంచిక 9 అనన్య ప్రచారంగల సినీ పక్షపత్రిక 1 15-10-77 1 రూపాయి

కాగడా

ఖైదీ కాళిదాసుకు జర్మానా

గడుసమ్మాయి తాసుబొత్తునీతి

పెళ్ళికాని పెళ్ళి దర్శకుని గోల

యమగోల మీద దేవాంతకుడు



అక్కినేనిలో ఏర్పడ్డ కొత్త కలత

ఎడిటర్స్ మెయిల్

మందలపు రోశయ్య—బండ్లవారిపాలెం

మన నటీ నటుల్లో తాగని వాళ్లెవరు ?

జవాబుకోసం బుర్రంతా పాడుచేసుకున్నాను పదినిమిషాలపాటు! ఉహూ! ఎవరూ దొరకలేదు!

సన్మానాల పేరుతో వచ్చి మనతారలు పదిపదిహేను వేలు సంపాదించుకుని పోతున్నారు. పైగా పతివ్రతలమని ఆత్మవంచన యెందుకు ?

పతులున్నవాళ్ళు పతివ్రతలు. పతుల్లేని వాళ్ళని పతివ్రతలని మీరు ఆపాదిస్తున్నారు. వాళ్ళనడంలేదే !

హెలెన్ శరీర బింకం యిప్పటికీ అలాగే వుంది కారణం ?

కొంత మందివి కాయ శరీరాలు. చితక బాదినకొద్దీ గట్టి పడుతుంది విగ్రహం. అదో అదృష్టం!

పి. వి. చలపతిరావు—గుడివాడ

అవసరానికి ఎవరో ఒకరు దొరకడం అదృష్టమా ? అవసరం గురించి ఆలోచన లేనప్పుడు అనుకోని సుందరి అర్ధాంతరంగా రావడం అదృష్టమా ?

అవసరం గురించి ఆలోచన రాకపోవడం అన్నది కేవలం దురదృష్టం! ఆకలి లేనప్పుడు ఘుమఘుమ లాడే ఆవకాయ కూడా అందంగా ఓమూల కూర్చుంటుందే తప్ప ముద్దలో మిక్సయి గుటుక్కున నోట్లోకి రాదు !

ఒక దొంగ ఒక యింట్లోకి దొంగతనానికి వెళ్ళాడు. గదిలో సాగుతున్న శృంగార కాండ చూశాడు. అప్పుడతడి బుద్ధి దొంగతనం మీదకు పోతుందా నడుస్తున్న దృశ్యం మీదే నిలబడుతుందా ?

ఎవడిక్కావలసింది వాడు చేసుకుపోతాడు. సెక్స్ వాంఛలు రగిలే మగాడికి మంచి బుద్ధులుంటాయే తప్ప నీచపు బుద్ధులుండవు. సెక్స్‌లో సంతృప్తి 'సంపూర్ణ మానవత'ను సృష్టిస్తుంది !

నిజం చెప్పండి. చిలకమ్మ చెప్పిందిలో సంగీతను చూస్తే ఏమనిపించింది ?

ఎస్. వరలక్ష్మి తమ్ముడు రవిని తల్చుకుంటే ఒళ్ళు మండిపోయింది. ఎన్ని జన్మల తపః ఫలితాన్నో యీ జన్మలో అనుభవించేస్తున్నాడు!

ఒక జడపిల్ల రెండుజడలపిల్ల వీరిలో మీకెవరిష్టం ?

రెండు జడల పిల్ల వయస్సులో చిన్నదిగా వున్నప్పుడూ, వీపు విశాలంగా శిలాఫలకంలా బలంగా వున్నప్పుడే అందం. ఒక్క జడ మాత్రమే వున్న పిల్లయితే జడ గంటలు అటూ యిటూ వూగేంత మెత్తమెత్తని 'వెనకలు' వున్నప్పుడే అందం. ఏదైనా యిష్టమే అసలు జుట్టంటూ కాస్త బలంగా వున్నప్పుడూ చేతికి మాంచి పూతగా దొరికినప్పుడూ !

ఒకదానికి సమాధానం చెప్పలేనివాడికి రెండోది కావాలన్నాడట! అలా వుంది మీ వరస. కిష్కింధ ప్రారంభించాక కాగడా అయిదు రోజులు లేటుగా చేరిందిక్కడికి?

అది కిష్కింద తప్పు కాదు. నాతప్పూ కాదు. మొరార్జీగారి ప్రభుత్వం లేబర్‌కు యిచ్చిన 'సరిక్రొత్త ఫ్రీడమ్' తప్పు! అదనంగా వచ్చిన సెలవల తప్పు! ప్రజాస్వామ్య వాదులం ప్రొడక్షన్ దెబ్బతిన్నా బాధపడకూడదు. ఫ్రీడమ్ వుంటే చాలు !

సంఘశ్రీ—మడకశిరా

అందమైన గులాబీకి వెనుక ముళ్ళుంటాయి. మరి సొగసైన చిన్నదాని వెనుక?

సిగ్గుంటుంది. జాగ్రత్తగా ఆదనూ పదనూ చూసుకుని తప్పించుకోకపోతే ఎదురు తిరిగి అల్లరిపాలు చేస్తుంది !

ఇందిరాగాంధీ అరెస్టు అయింది. కామెంట్ ప్లీజ్ ?

రిజల్టు రాదనుకుంటే ఆవిడేకాదు ఏ ఆడదీ తొడకొట్టి బజారు కెక్కదు. ఆవిడ ఆశయం నేరవేరింది. జనతా మొరాలిటీ ఒక్క దెబ్బకి చచ్చింది!

ఎ. వీరబ్రహ్మాచారి—మిర్యాలగూడెం

యర్రమిల్లి నరసింహంగారు విశాఖపట్నం ఒంపు సొంపుల్ని గురించి తెగ రాస్తుంటే మోజుపడ్డాను. విశాఖ పొయొచ్చాను. ఏమీ కనిపించలేదక్కడ! ఏమంటారు ?

అంత సిటీలో ఏదీ లేదంటే నేనొప్పుకోను. నరసింహంగార్ని యిప్పటికీ నమ్ముతున్నాను నేను. ఒంపు సొంపులన్నవి బట్టవిప్పుకుని ఎదురుగా రావు. వెతికి పట్టుకున్నప్పుడే అందం!

ఒక మంచి ముహూర్తం చూసుకుని మీరు కూడా ఒకతారను పెళ్లాడేసెయ్యకూడదూ?

డబ్బున్నవాళ్ళూ అధికారంలో వున్నవాళ్ళూ అయితే ఎప్పుడూ ఒక క్రేన్ ఎదురుగా పెట్టుకోగలరు మునిగిపోతుంటే బయట పారేయించుకుందుకు. మనకా కెపెసిటీల్లేవు గనుక 'రిస్కు' చెయ్యడం అంత మంచిది కాదు!

ఈ మధ్య మా వూరికి ఒక బట్టలషాపు ఓపెన్ చెయ్యడానికి నారాయణరావు కవిత సత్యప్రియ వచ్చారు. ఎన్. టి. ఆర్ ఫాన్సూ ఎ. ఎన్. ఆర్. ఫాన్సూ కాగడా పాఠకులం చూడ్డానికి వెళ్ళాము. నారాయణరావుకు లోపలకు విజిటింగ్ కార్డులు పంపించాము. ఆయన మాకు కనిపించడానికి



చితికి చివికి శిథిలమైపోయిన బ్రతుకులోంచి బయటపడాలన్న ఆలోచన ఏకొంతమంది ఆడవాళ్ళకోగాని రగలదు. యీ పిల్ల (వెన్నిరాడై నిర్మల) క్రీస్తుకాలపు రాజరికాల్లో రాజులమధ్యా రణరంగధీరుల మధ్యా ఎంతో నలిగిపోయింది. తనను తాను తెలుసుకుంది. తనకు లభించని సంతృప్తి ఎక్కడుందో గుర్తించింది. గమ్యం చేరుకుంది. విజయచంద్రు పూర్తి చేస్తున్న భారీ వర్ణచిత్రం 'కరుణామయుడులో' ఒక రస దృశ్యం!

తీరిక లేదన్నారు. కామెంట్ ప్లీజ్ ?

నారాయణరావా ? ఎవరతను ? మీకు బుర్రలేదా ఎవరొచ్చినా పరుగెత్తడానికి! అందునా యిద్దరాడతారల వెనుక వెళ్ళిన మగాణ్ణా మీరు చూడగోరింది! రామరామ!!

కవితను చూస్తే సినిమా తార అనిపించలేదు. సత్యప్రియ చెక్క బొమ్మలావుంది. కామెంట్ ప్లీజ్ ?

అందుకే యిప్పుడొస్తున్న 'చిల్లర కొట్లు' కంటె మీకొంపల్లో పనిచేసే వయస్సు మళ్ళిన పనిమనుషులు బెటరంటాను నేను. హాయిగా అమను చూసుకుని వాళ్ళనిచూసుకుంటూ ఆనందించక యీ ఖర్మేమిటి మీకు ?!

బి. నర్సయ్య—అయిజ

ఇంతకీ ఎలాటి ఘడియల్లో పుట్టావయ్యా శర్మాజీ! నీ 'పాము—పుట్ట' జోక్ పాడుగాను—నవ్వలేక ఛస్తున్నాం పో! విన్ను కాష్టంలో పెట్టినా కాలేకట్టెలుకూడా లేచి నిలబడేటట్టున్నాయి! (సారీ! అభిమానంతో అనకూడని మాట అన్నాను. ఏమీ అనుకోవద్దు)!?

అనుకోవడందేనికి! తిట్టులోవున్నతీపి నాకు బాగాతెలుసు! "కొరికేస్తా...." దొంగనాకొడకా" అందో తార తన పెళ్ళికి ముందొకరోజు నలిపేస్తూ!

పేరకం హరిగోపాలరావు—విజయవాడ

పి. ఆర్. వరలక్ష్మిమీద మీ అభిప్రాయం!

ఎత్తుపల్లాలూ చుట్టుకొలతలూ వెడల్పయిన పెదవులూ లేనిఅందాల్నీ ఆకర్షణల్నీ సృష్టిస్తాయి కొందర్లో. సరైన మందు జతపడితే గంటకో మంచం విరగ్గొట్టి పారెయ్యొచ్చు !!

నాకు బేడీలు వేస్తేనే వస్తాను లేకపోతే రాను అందట ఇందిరాగాంధీ అరెస్టు సమయంలో ! కారణం !

ఉత్తుత్తి అరెస్టుకే ప్రజల్లో యింత సానుభూతి వస్తే బేడీలువేస్తే మరెంతగా వస్తుందో అంచనా బాగా వుందా మెకు! చరణ్ సింగ్ చెప్పినట్టు 'చెయ్యపుచ్చుకుని లాక్కుపోతే' ఢిల్లీ స్మశానమయ్యుండేదా రోజున ! మన సెంటిమెంటావిడకు బాగాతెలుసు !

ఇందిర అంటే ప్రజల్లో యింకా యింత గౌరవం వుండడానికి కారణం !

ఒకరిమీద ప్రబలే అసహ్యం మరొకరి మీద అవ్యాజానురాగానికి కారణం కాకతప్పదు ! ఛీ-వాడికంటె యిదే మెరుగు అనిపించుకుంటున్నారు జనతా వాళ్లు !

అకస్మాత్తుగా దేవుడు ప్రత్యక్షమై నరుడా ఏమి నీకోరిక అంటే ఏమనికోరతారు ?

నావయస్సూ నాకుదొరికే వాళ్ళవయస్సూ యిలాగేవుంచు, యింతకుమించి పెంచకు అని! ప్రొహిబిషన్ వద్దని ప్రార్ధించను. అది వచ్చివచ్చేదేమీ కాదు—యీలోగా వాళ్లే పోతారు !

ఎడిటర్స్ మెయిల్

కె. ఎస్. రావు—రాజోలు

గడుసు అమ్మాయిలో సారాషాపు పక్కనున్న దుకాణంలో కొట్టుకు సరిపడా కూర్చున్న గున్నఏనుగు ఎవరు?

ఆమె ఎవరో నాకు తెలియదుగాని ఆ మాత్రం వేషాలకే నిర్మాతల, తదితరుల 'దరిద్రం' గడిపేస్తున్నారు కొందరు యీరోజుల్లో. నేనో చిత్రం తీస్తేగిస్తే శ్రీప్రియలాటి పనిపిల్ల వేషం ఖాయమామెకు!

గడుసు అమ్మాయిలో పూల పిల్లగానే బాగుంది జయసుధ అప్ టు డేట్ డ్రెస్సుల్లోకన్న! ఎందుకంటారు?

అప్ టు డేట్ డ్రెస్ ఆ ఒంపు సొంపుల్ని తినేసింది. ఒళ్ళున్నపిల్ల లంగా ఓణీల్లోనే బాగుంటుంది. జయసుధే కాదు, ఎవరైనా అంతే!

జీవితంలో వసంతం పోయింది! కారణమేమిటంటారు?

ఊరువులూ వెనకలూ లేని పిల్ల ఊరువుల దగ్గర టైట్‌గా వుండే బెల్ బాటమ్ ఫాంటు వేసుకుని 'అవళ్ళ'న్నవి కాగడా వేసి గాలించినా కనపడకుండా ఎదురుగా నిలబడితే ఎలా వుంటుందో అలా వుందా చిత్రం. ఏమౌతుంది పోక!

మా ఇద్దరికథలో వర్షంలో తడిసి తడిసి ఒంపు సొంపులన్నీ ముద్ద ముద్దలుగా విసిరేసింది మంజుల మగాళ్ళ ముఖాల మీద. మీరు రివ్యూలో రాసినట్టు నిజంగా ఒక్కొ ఆపాంగూ సీనే బాగున్నాయి. మరచిపోలేక పోతున్నాము....వరదాతీరాలంటే మార్గం?

కాకినాడ సూర్యనారాయణ పురం పోయి అంతకంటె బలంగా వున్న దాన్నొకత్తిని బీచ్ ఒడ్డుకు పట్టుకు పోండి. రెండుసార్లు ముంచి లాగండి. మంజుల్ని వూహించుకోండి. పక్కని చక్కటి పడవలుంటాయి. అందులో దూరండి. దాన్నిమాత్రం ముంచెయ్యకండి!

సాధారణంగా మగవాడికి తన భార్యకంటె యింకొకడి భార్య అందంగానూ ఆకర్షణగానూ కనిపిస్తుంది. కారణం?

అది అబద్ధం. తనను ఆకర్షిస్తున్న ఆ పరాయి దానికంటె తన పెళ్ళాం అందగత్తె అన్నది అలాటి వాళ్ళందరికీ తెలుసు. రాకా పోగా ఒక ఆడదానికీ మరో ఆడదానికీ ఎన్నో తేడాలుంటాయి ఆకర్షణల్లో. ఎక్కడ ఏ కండ కాస్త వలవేసి లాగుతుందోనిర్వచించలేం గాని లాగుతుంది. దాన్నే 'వెరైటీ' అంటాన్నేను!

జనతా, కాంగ్రెస్‌ల వైఖరి చూస్తుంటే కొన్నాళ్ళకి దక్షిణాది ఉత్తరాది అంటూ విడగొట్టేసుకుని పట్టుకుపోరు గదా అని పిస్తోంది....?



తడిసి బయట కొచ్చి తపతపలాడే ఒళ్ళంతా విప్పిపరిచి ఆరేస్తే అప్పుడప్పుడేర్పడే ప్రమాదాలెంతటివో ఆడదానికి తెలియదనుకోము. తనకున్న సరుకు మనకు చూపించాలనీ మనం మెచ్చుకోవాలనీ కోరుకుంటుందే తప్ప మెచ్చుకున్న తర్వాత ఎలాటి 'మర్యాద' చేస్తామన్నది గుర్తించదు. పైగా మనకు 'నీతి' లేదంటుంది తనకెంతో వున్నట్టుగా! ఏ పామును పట్టడానికి యీపుట్ట యత్నిస్తోందన్నది 'ఇంద్ర ధనుస్సు' చూస్తే తెలుస్తుంది!

అసలు ఆ యిద్దర్నీ ఎవడు పట్టుకు పోతాడన్నది నా సందేహమిప్పుడు!

చరణ్ సింగు యిందిరా గాంధీ తనకు 'చెల్లెలు లాంటిది' అన్నాడు. ఆమె తండ్రిగారు తనకు నాయకుడు అన్నారు. అంత ప్రేమా భక్తీ వున్నవాడు ఎందుకు అరెస్టు చెయ్యడానికి అంత పట్టు పడుతున్నట్టు?

వరసలన్నవి మనసులో వున్న మోసాన్ని దాచుకుందుకు పుట్టుకొచ్చేవి! ఎవడికీ ఎవత్తీ అనవసరంగా చెల్లెలు కాదు. నన్నెవరైనా అన్నయ్యా అంటే చస్తే ఒప్పుకోను. రాగా పోగా 'యీ జన్మలో నిన్ను అడగమలే' అని అభయమిస్తాను!

ఎమర్జెన్సీలో ఎన్నో ఘోరాలు చేసిన ఇందిరను యిప్పటికీ విమర్శిస్తూనే పరోక్షంగా సమర్థిస్తున్నారు మీరు. ఆమెను అరెస్టు చెయ్యడం మీకు నచ్చదు. ఏమంటారు?

ఆమె ఏ నేరం చేసిందో పకడ్బందీగా ఆధారాలు చూపిస్తూ అరెస్టు చెయ్యమనండి. అంతేగాని రూమర్లనూ వదంతులనూ కేసులుగా నమ్మమంటే నమ్మలేన్నేను. పదిమంది నేరస్తులు తప్పించుకున్నా బాధపడనుగాని ఒక నిర్దోషి మీద నేరం రుద్దడం నభ్య మానవ లక్షణం కాదు. జనతా వెధవ పని చేసింది! ప్రపంచం ముందు నవ్వుల పాలైంది!

పి. కృష్ణారెడ్డి—పి. ఆర్. పల్లె

మగాడూ ఆడదీ మామూలుగా మంచం ఎక్కడానికీ మందుకొట్టి మంచం ఎక్కడానికీ తేడా?

మామూలుగా మంచమెక్కితే ఉద్రేకంతోబాటు సబ్‌కాంషస్ పని చేస్తూ వుంటుంది గనుక అప్పుడే అయిపోయిందా అన్నంత తొందరగా ముగిసి పోతుందా కథ. మందు మత్తిస్తుంది గనుక మత్తులో టైమ్ తెలియదు. బలం రెట్టింపౌతుంది. ఓ మాదిరి మంచమైతేఫళుక్కున మధ్యకు విరగవచ్చు కూడా!

ఎస్. ఎస్. ప్రకాష్‌రెడ్డి—హైదరాబాద్

ముత్యాలముగ్గు సంగీతకూ చిలకమ్మ చెప్పింది సంగీతకూ తేడా గమనించారా?

కొత్త పిందెలా కనిపించిందప్పుడు. పెళపెళ్ళాడుతూ పక్వానికొచ్చింది యిప్పుడు!

రాత్రిళ్ళు ఎక్కువగా కలలు వస్తున్నాయి ఏంచెయ్యమంటారు?

కలలకు కారణాలురెండు. ఒకటి అజీర్ణం. దానికి డాక్టర్ను చూడండి. రెండోది సెక్స్‌కు సంబంధించిన వాంఛలు పెరగడం, అవి తీరకపోవడం. కనుక అందుకు ప్రయత్నించండి. రెండవ తరగతికి చెందిన కలలు మరీ ఆరోగ్య నాశనానికి కారణం!

శోభన్‌బాబు సినిమాలన్నీ ఫ్లాపులు! ఏమౌతాడు చివరికి?

ఏమీ అవడు! రేటు పావలా తగ్గలేదు సరిగదా పాతికపెంచాడు. పిక్చర్లు ఫెయిలవుతున్నా డిమాండ్ పెరుగుతూనే వుంది ఎందుకోగాని!

దీపకి అంతపెద్దవిగా పెరగటానికి కారణం కనుక్కోమంది నా ఫ్రెండ్. కొంచం చెప్పగలరా?

అవి పెరగడానికి ప్రత్యేకమైన ఇంజక్షన్లు వచ్చాయి. అప్పుడప్పుడు పెరిగి పెరిగి రెండురెళ్ళు నాలుగైన ఘట్టాలు కూడా వింటున్నాం యీమధ్య. ఒకామె అక్రమంగా వచ్చిన తక్కినరెండూ ఆపరేషన్ టేబుల్‌మీద సుఖంగా తీయించేసుకుంది. అంతేకాదు, కొంతమంది నటీనటులూ నిర్మాతలూ డైరెక్టుగా విదేశాలనుంచి కొన్ని ఇంజక్షన్స్ తెప్పించుకుంటున్నారిప్పుడు. పడుకోవడానికి ముందు ఒకటి పొడిపించేసుకుంటే ప్రొద్దున్న ఆరుగంటలకు ప్రొద్దు ముఖాలమీద పదేంతవరకూ పని జరుగుతూనే వుంటుందట! అందుకే కొన్ని షాట్లలో తారలముఖాలు నిద్ర ముఖాల్లా కనిపిస్తున్నాయి!

వై. జి. పి. చందు—రేపల్లె

సినిమాల్లోని ప్రేమికులు ఒక పొదచాటుకో గుబుర్ల లోకో దూరిపోయినప్పుడు ఆగుబుర్లూ పొదలూ తెగ కదిలి పోతాయెందుకు?

పనిలేక!

పెదవులమీద ముద్దెట్టుకోవడం నిజమైన ప్రేమ కాదంటాను నేను. అది కామం మాత్రమే. ఏమంటారు?

మీరు అలాగేచెయ్యండి చేతిమీదో నొసలుమీదో అంటీఅంటకుండా ఒకటి పారేసి. తక్కినదానికి ఆమె మరొకణ్ణి చూసుకుంటుంది! కామం రగలనిదే ప్రేమకు అవకాశంలేదు. అదిశుద్ధ నాన్సెన్సు!

నేనీమధ్య ఓకథ చదివాను. "ఒకాయనకు అయిదుగురు ఆడపిల్లలు. పెద్దదానికి పెళ్ళి అయివుంటే నలుగుర్ని కనిఉండేది. రెండోదానికి పెళ్ళీడు దాటిపోయింది. మూడోది మాత్రం అటోకాలూ యిటోకాలూ వేసుకూర్చుంది—" దీని అర్థమేమిటి?

ఎడిటర్స్ మెయిల్

అటుకీ యిటుకీ మధ్య కావలసిన అవసరాన్ని గుర్తించిందని చెప్పడం! రసికత లెరిగిన రచయిత! నన్నెందుకు కాపీ కొట్టాడన్నది మాత్రమే ప్రశ్న!

వరహాల బండు—హైదరాబాద్

మీరుచెప్పిన ప్రకారమూ చిలకమ్మచెప్పింది చిత్రంలో చూపిన ప్రకారమూ నాస్నేహితుడొకడు పనిమనిషి లోపలకు రాగానే తలుపులువేసేసి బలవంతంచేశాడు. ఆమె పోయి మొగుడికి చెప్పుకుంది. కథ మావాడి ఎముకలు విరిగేదాకా నడిచింది. ఇలా తన్నులు తినిపిస్తే ఎలాగండీ పాడు సలహాలు చెప్పి?

బలవంతంచెయ్యమనీ తన్నులుతినమనీ నేనెప్పుడూ చెప్పలేదు. ఎంత పనిపిల్ల అయితేమాత్రం ఆత్మాభిమానం వుండదూ? బాగాజరిగింది మీస్నేహితుడికి! "ఈ అనుబంధంవల్ల నాకుకూడా రెండురకాల ప్రయోజనాలుంటాయి" అన్న నిర్ణయానికి ఆమె వచ్చేంతవరకూ టచ్ చెయ్యకుండా రెచ్చగొడుతూ వుండాలి. అవకాశం కోసం ఆమె ఎదురుచూడాలిగాని అమాంతంగా మీదపడితే వీపు చిట్లిపోదూ!

మాయింటికి కొద్దిదూరంలో ఓ కళ్ళద్దాల పిల్లవుంది. నాకేసి అదోలాచూస్తూ వుంటుంది. మాయింట్లోనూ వాళ్ళింట్లోనూ కూడా ఒకేపనిపిల్ల పనిచేస్తుంది. ఆవంక పెట్టుకుని 'పనిపిల్ల వుందా' అని మాయింటికి వస్తూవుంటుంది. మీసలహా?

ఆపిల్లకికూడా పనిపిల్లతో అలవాటుందోయేమో ఖర్మ! పనిపిల్లను కాస్త మంచి చేసుకోగలిగితే త్వరలోనే సవ్యసాచి కాగలరు మీరు! మీకు నా ఆశీస్సులు!


ప్రతిదేవుడి గుడిమీదా సెక్సు బూతే! పవిత్రమైన దేవాలయాలమీద యీబూతు బొమ్మలెందుకు?

సెక్సులో సంపూర్ణ సంతృప్తిని సాధించుకున్నవాడే దేవుణ్ణి నేరుగా నిష్కల్మషంగా చూస్తాడు. అదేదో ముందేడిచి ఆతర్వాత నాదగ్గరకు రమ్మన్న సూచన అది!

కె. వెంకటేశ్వర్లు—సూరత్

నేను ఒక అమ్మాయిని ప్రేమిస్తున్నాను. చూపులూ నవ్వూ చూస్తే ఆమెక్కూడా నేనంటే ఇష్టమేననిపిస్తోంది. ఓ చీటీరాసి విషయం తేల్చుకుందామంటే ఆమె గుజరాతీపిల్ల. తెలుగురాదు. నాకు గుజరాతీ రాదు. ఎలా నాభావం ఆమెకు తెలిపేది?

చూపులుచూపి గుర్తించలేనివాళ్ళకి ఉత్తరాలఖర్మ! అలాటిపిల్ల దొరికితే మాత్రం యేంచేస్తారు అవసరానికి ఒకసారో నాలుగుసార్లో అయిందనిపించుకోవడం తప్పు! పెళ్ళాడ్డానికి పనికిరాదుగదా! పోతే నాకు గుజరాతీ బాగావచ్చు. ఇక్కడకు పంపించండి—మీ భావం ట్రాన్స్‌లేట్ చేసి చెప్పి చెక్కుచెదరకుండా పంపించేస్తాను!



ముందు పట్టు కంటె వెనుకపట్టులో మరింత జిల్లు మంటుంది అడపిల్ల ఒళ్ళంతా. వెనుక స్పర్శ వెన్ను తట్టి లేపుతుంది ముందుల్ని ముద్దు ముద్దుగా. ఈ రకం పట్టుతో స్టార్టయిన మొదటి కలయికను మరుజన్మదాకా మరచిపోదు. 'గడుసు పిల్లోడు' లో కొన్ని పట్లకు చెందిన పాతాలు చెబుతాడు మంజులా శోభన్‌బాబూ!

కుప్పిలి వెంకటేశ్వరరావు—మద్రాసు

కాగడాకూ మిగతా పత్రికలకూ అక్కినేనికీ మిక్కిలినేనికీ వున్నంత తేడాకనిపిస్తుంది. కారణం?

హీరో హీరోయేగదా ఎంతయినా! నసపెట్టడు. ఏదో రసం రాలుస్తూనే వుంటాడు!

నిన్నమొన్నటి కుర్రాడు నరసింహరాజు "పాతగంగాళం"లోపడికొట్టుకుంటున్నాట్ట?

వెరీగుడ్! లాండ్ టు స్కై ఎక్స్‌పెడిషన్!!

ఎం. నరసింహస్వామి—విశాఖ

శర్మగారూ! కొన్నిపత్రికల్లో తారలజాకెట్లూ వాటికొల్తలూ యిస్తున్నారు. కాగడాలో వారిరేట్లూ లభించేచోట్లూ ఇవ్వకూడదూ?

ఆ రేట్లు నిలకడగా వుండవు. వెయ్యికి మీకు ఒప్పుకున్నరాత్రే ఓచెట్టియారు వచ్చి మూడువేలంటే మీకు ముట్టయ్యానని చెప్పి ముట్టజెప్పేస్తుంది వెయ్యి. ఇక చోట్లు అంటారా పోలీసు నిఘా పెరిగిన తర్వాత (మద్రాసులో) హొటళ్ళకు పోవడం తగ్గించేశారు. కొంతమంది దుకాణాలు ఇళ్ళల్లోనే. కాదనుకుంటే ఎవరూ లేకుండా రాకుండా పిల్చుకుంటే రమ్మన్నచోటికే వస్తారు! మీ పిచ్చిగాని యీపబ్లిసిటీవల్ల సర్క్యులేషన్స్ పెరగవు పత్రికలకు!

జయసుధ వక్షస్థలం మూడుంపాతిక అంగుళాల ఎత్తట! ఒకపత్రిక చెప్పింది. మరి మీ మంజుల వక్షస్థలం ఎత్తు?

మనిషికి పొడుగు వెడల్పులకుతగ్గ ఎత్తులుండాలి. మామంజులది అయిదున్నరఅడుగుల పరిధి ఒక్కొక్కటి దాదాపు పదిహేను. జనతా అధికారంలోకి వచ్చాక విద్యావిధానం మారుతుందన్నారు. ఇదేనా మార్పు!

విజయనిర్మలా నన్నెప్పుడు డైరెక్టు చేస్తావు? అన్నారట అక్కినేని. ఆరోజు త్వరలోనే వస్తుంది అందట ఆమె. ఏమిటీ అన్యోన్యత?

వేళాకోళంగా మొదలుపెట్టి చివరికి నిజం చేసుకుంటాడాయన అవసరాన్నిబట్టి!

సుదర్శన్—భీమవరం

మీ సువిశాల పౌష్టవాంగి మంజుల తెలుగు తారల్లో ఎవర్ని పోలి వుంటుంది?.... చెబుదురూ కాస్త?

ఫిఫ్టీపెర్సెంటు కె. ఆర్. విజయనూ, ట్వెంటీఫైవ్ పెర్సెంటు కనకదుర్గనూ, ట్వెంటీపర్సెంటు మంజు భార్గవినీ ఫైవ్ పెర్సెంటు జముననూ పోలివుంటుంది. అందర్నీ కలిపితే ఎలా వుంటుందో చివరికి అలా వుంటుంది!

జయప్రద—రేపల్లె

పదిమందితో పోయిన ఆడదాన్ని కట్టుకున్న మగవాడి మీద మీఅభిప్రాయం?

ఆమె ఒక నిర్ణయానికి వచ్చినతర్వాతనే యితడు చేసుకునివుంటాడు. అవసరమైతే ప్రాణం పోగొట్టుకుంటుందేగాని మరొకడికి లొంగదు అలాటిది! అదృష్టవంతుడు—మీరేమైనా అనండి!

లింగంపట్టాభిరామయ్య—విశాఖ

స్త్రీకీ పువ్వుకీ తేడా ఏమిటి?

రెండోది నలిగిపోతుంది. వాడిపోతుంది. రాలిపోతుంది. కేర్‌చెయ్యం. మొదటిది అలాకాదు. నలిగినకొద్దీ మెరుగౌస్తుంది. మెరిపినకొద్దీ వాడిపెరుగుతుంది. రాత్రే మననుంచి రాలాలిగాని ఆమెనుంచి పెద్దగా రాలిపోయేది' ఏదీవుండదు!

కాగడాలో ఎప్పుడూ పాతశీర్షికలే వుంటాయి. కొత్తశీర్షికలు వుండవు. కారణం?

మనకుండేవికూడా పాతవే. కొత్త కొత్తవి పుట్టుకురావు. పాతవాటితోనే కొత్త కసరత్తు చేస్తూవుండాలి!

ఎ. వీరబ్రహ్మచారి—మిర్యాలగూడెం

గుండె జబ్బులకు 'సంభోగం' పెద్ద చికిత్సగా ఉపకరిస్తుందట! నిజమేనా?

శృంగారంలో రక్తప్రసారపు స్పీడ్ పెరుగుతుంది. ఎక్కడెక్కడో గడ్డకట్టి కూర్చున్న ప్రతి రక్తబిందువూ జలజలా జలపాతంలా ఉరుకుతుంది. కాగా గుండె జబ్బులకు సంభోగం సర్వదా ప్రశస్తం. అలా అని రోజుకి మూడుసార్లకు తలబడ్డాడా మోక్షం మరునిమిషంలోనే ముందుకొచ్చి పిలుస్తుంది!

(తరువాయి 13 వ పేజీలో)

చోటాతార సొంత కథ

శర్మగారూ! గుడ్ బై! నేను వెళ్ళిపోతున్నాను.

ఎక్కడికి?

మా వూరు!

మళ్ళీ వస్తావుగా?

ఇంక రాకూడదనుకునే వెడుతున్నాను!

ఏమిటంత విరక్తి? ఎవరి మీద కోపం వచ్చింది?

ఎవరిమీదా లేదు. నా మీద నాకే వచ్చింది.

బాగా బుద్ధి చెప్పారు!

అదేమిటి? నేను నిన్ను చూసే ఆర్నెల్లు దాటింది! అదీగాక నేనెప్పుడూ నువ్వు బాగుండాలనీ పైకొస్తావనీ ఆశించానే గాని మరో వుద్దేశ్యమేదీలేదే!

ఛా! ఛా! నా ఉద్దేశం అదికాదు. నన్ను మీరెప్పుడూ బాగుండాలనే ఆశీర్వదించారు. కాని గత కాగడా చదివాక నాలో ఏదో మార్పు వచ్చింది. తను పాడయేదే కాకుండా బిడ్డల్ని కూడా పాడు చేసే మన ప్రత్వమే మిగుల్తుందిక్కడి ఆడవాళ్ళకి అని రాశారు గదా. అది నూటికి నూరుపాళ్ళూ నిజం. అందుకే దీపం వున్నప్పుడే ఇల్లు చక్క బెట్టుకోమన్నట్టుగా గుడ్ బై కొట్టేస్తున్నాను పరిశ్రమకు!

నీకు పెళ్ళే కాలేదే! బిడ్డలెక్కణ్ణుంచి వచ్చారు?

ఆ మాట మీ నోటంట వస్తుందని నాకు తెలుసు! నాకు పెళ్ళి కాలేదు. బిడ్డలూ లేరు. ఈలోగా నేను మాత్రం ఎందుకు పాడైపోవాలన్న బాధ రగిలింది. అంతే!

ఇంతవరకూ నువ్వు పాడైపోలేదా?

లేదు!

కొంచెం కూడా?!

పాడవడానికి కొంచెమూ చాలా అన్నదేముంటుందండీ! రెండేళ్ళయింది వచ్చి. ప్రయోజనం కనిపించడంలేదు!

(ఈ పిల్ల చక్కగా తెల్లగా పాలరాతి బొమ్మలా పొడుగ్గా వుంటుంది. చక్కటి చేపకళ్ళూ మిసమిసలు చిందే చెక్కిళ్ళూ రత్నాల్లా మెరిసే పళ్ళూ అన్నీ వున్నాయి. ప్రథమ శ్రేణిలో నిలబడగల అందగత్తెల్లో ఒకతె అని చెప్పడానికి, ఒంటికితగ్గ మెత్తమెత్తని బరువైన వత్తులూ, పైనుంచి క్రింది దాకా సన్నగానిదిగిన వెనుకలూ, మరీ సన్నం కాని వయస్సుకు తగ్గ లేత లేత నడుమూ, ఎంత 'మంచి' మగాణ్ణయినా చటుక్కున యిబ్బంది పెట్టేస్తాయనడం నిజం. ఒక్క మాటలో చెప్పాలంటే బాపు 'సీతాకళ్యాణం' లోఒయ్యారంగా విలాసంగా అంగాంగ విన్యాసాలతో అలఓకగా పడుకున్న గంగలా మురిపిస్తుంది ఎదుటి వాళ్ళని. కూర్చున్నప్పుడు ఒక అందం కనిపిస్తే లేచినిలబడి పైట సర్దుకుంటున్నప్పుడు మరోరకం అందం ముప్పుతిప్పలుపెడుతుంది మనుషుల్ని. ఇక పడుకుంటే ఎలావుంటుందన్నదీ, అదృష్టం అనుకోకుండా ఆవరిస్తే ఆ తెల్లటి చీర తొలగిస్తే ఏమధుర మనోహర పకృతి కనిపిస్తుందన్నదీ పాఠకులకు ఒదిలేస్తున్నా!)

ఎక్కే కొంపా దిగే గడపగా తిరిగాను ఆఫీసు ఆఫీసుకీ. చిన్న చిన్న వేషాలిచ్చి గౌరవించిన వాళ్ళూ వున్నారు. రేపురా మాపురా అని తిప్పిన వాళ్ళూ వున్నారు. అడ్రస్ యిచ్చిపో అని మామూలుగా తప్పరించేసిన వాళ్ళూ వున్నారు. ఈ అడ్రస్ యిచ్చిపో అన్నవాళ్ళు ఒక విధంగా మంచి వాళ్ళు. ఆశ ఒదులుకోవచ్చు నక్కడ!

ఏవో చిన్నచిన్న వేషాలు వేశానంటున్నావుగా, అలాగే మరికొన్నాళ్ళు ప్రయత్నించు. ఏరోజు అదృష్టం అమాంతంగా మీద పడుతుందో ఏం చెప్పగలం!

ఆ ఆశలేదు, నేనుపైకొస్తానన్న నమ్మకం పోయింది. ఇంకా ఆశలుపెంచుకుంటూ జీవితాన్ని నాశనం చేసుకోలేను!

నాశనం కావడం గురించి మాట్లాడుతున్నావు. ఎందుకు నాశనం కావాలసలు?

నిజం చెబుతున్నాను. నేనింతవరకూ ఒళ్ళమ్ముకోలేదు. పైకిరావాలన్న ఆశలతో ఆ స్థితికి దిగజార దల్చుకోలేదు. మీకు తెలుసు. మాది పెద్దకుటుంబం. నా ఆశలతో మా కుటుంబ ప్రతిష్టను మరింత పాడుచెయ్యలేను. హాయిగా వెళ్ళిపోయి పెళ్ళోగిళ్ళో చేసేసుకుంటే హాయిగా వుంటుంది ప్రాణం!

నిరభ్యంతరంగా చేసుకో! కావాలంటే పెళ్ళికి నేనూవస్తాను. ఓచిన్న కానుక కూడా యిస్తాను. కాని అడిగే ప్రశ్నకు జవాబుచెప్పు. చిన్నచిన్న వేషాలేవో వేశానన్నావుగా సినిమా పరిశ్రమలో రెండేళున్నావుగా! చెడిపోలేదంటే ఎవడు నమ్మిచేసుకుంటాడు నిన్ను పెళ్ళి? అసలింతకీ, చెడిపోకుండా వేషాలు ఎలావస్తాయనుకుని వచ్చావు?

మీరన్నది నిజమే, కాని నామనస్సుకు నాకు తెలుసు నేనేమిటో. మీరన్న విధంగా చెడిపోకతప్పదని నిర్ణయానికివచ్చిన తర్వాతనే వెళ్ళిపోవడం మంచిదన్న నిర్ణయానికి వచ్చాను!

పైకొస్తానన్న భరోసా నీమీదనీకుంటే చెడిపోవడంలో తప్పేముంది! చెడిపోకుండా పైకొస్తానని ఎలాఅనుకున్నావు వచ్చేముందు?



తనంతతానుగా సెకండ్ టేక్ కి యత్నిస్తున్న సందర్భం కనబడుతోంది యీఘట్టంలో. ఫస్టుటేక్ లో ఎవరోడి ఎవరు గెల్చారన్నది మనకు తెలియదు గాని సెకండ్ టేక్ కి రెచ్చగొడితే ఎంత బలమున్న బెడ్డయినా పటామని విరగడం ఖాయమన్నది కొందరాడవాళ్ళకు తెలియదు. 'దొంగలకు దొంగ' లో జయప్రద!

ఆ అభయహస్తాల వెనుకవుంటాయే....చూపులు వాటిని అర్థం చేసుకున్నాను, నమిలి తినేసేలా వుంటాయి మరీ కొన్నిచూపులు! నమిలి తిని నన్ను బ్రతికిస్తే ఫరవాలేదు .... నమిలి తిని ఉమ్మేస్తే....! అందుకే ఒదిలేస్తున్నాను ఫీల్డు:

ఏమీ ఆలోచించుకోలేదు వచ్చేముందు. వచ్చినతర్వాత నా ప్రయత్నాలకు నేను అనుసరించిన విధానాలు కారణంగా సరైన రిజల్టు రాలేదు. అందరూ మీరన్నట్టే చాలా పైకొస్తావు అన్నారు. ఇప్పటికీ అంటున్న నిర్మాతలూ దర్శకులూ లేకపోలేదు. కాని ఆ అభయహస్తాల వెనుక వుంటాయే చూపులు—వాటిని బాగా అర్థంచేసుకున్నాను. నమిలి తినేసేలా వుంటాయి మరీ కొన్ని చూపులు. నమిలితిని నన్ను బ్రతికిస్తే ఫరవాలేదు. కాని ఆ చూపులకు లొంగిపోతే—నమిలితిని ఉమ్మేస్తే—ఆ నరకం కంటె ఇప్పటి నానిర్ణయమే మంచిదికదూ!

నీనిర్ణయం ఏదైనా నువ్వుతీసుకో. కాని రెండేళ్ళుగా చిన్నచిన్న వేషాలు వేశావు. నన్నడిగితే నువ్వు అల్ రెడీ చెడిపోయావు! నన్నే పెళ్ళాడమంటే చెడిపోయిన సినిమాదాన్ని చేసుకుంటున్నాననుకునే చేసుకుంటాను!

....

ఏం మాట్లాడవేం?

ఏంచెప్పను?, అదీనిజమే! ఇప్పటికి ఆ అప్రతిష్ఠవచ్చింది. కాదనను. కాని నేను చెడిపోయానన్న బాధ కనీసం నా మనస్సులో నాకువుండకూడదుగా?

ఎవడిక్కావాలి నీ మనస్సు? నిజంచెబుతున్నాను. రెండేళ్ళయింది నువ్వు ఫీల్డులోకివచ్చి. అంతకుముందు మినిమం ఏడెనిమిదేళ్ళు అయుంటుంది నువ్వు పెద్దమనిషివి అయి. యీ ఏడెనిమిదేళ్ళలోనూ, ముఖ్యంగా యీ రెండేళ్ళలోనూ నీశరీరం నిన్నేదీ అడగలేదంటేనూ కనీసం కొద్దిసార్లయినా దానికోరిక తీర్చలేదంటేనూ నమ్మేంత చవటనుకాను నేను. బుకాయించవచ్చునుగాని ఆ బుకాయింపుకూడా కాస్త నిజాయితీగా వుండాలి!

అదినేను కాదనడంలేదు. ఒళ్ళమ్ముకోలేదన్నానుకాని నాక్కావలసింది నేనుపొందలేదని చెప్పలేదుగా! నా శరీరం నాకేదో కావాలని అడిగినప్పుడు మీరు చెప్పినట్టు నా యిష్టంతో నేను మీతో సుఖం అనుభవించడానికీ, మీరేదో వేషమిచ్చి పైకి తెస్తారన్న ఆశలతో నాకిష్టంలేని మీకులొంగిపోయి తర్వాత మోసపోయి ఆత్మాభిమానం దెబ్బతినగా కుళ్ళి చావడానికీ తేడా లేదూ!

అదీసంగతి! అలారా దార్లోకి! ఇంతకీ ఫిలిం పరిశ్రమలో అందరూ వాడుకుందుకు మాత్రమే వేషాలిచ్చేవాళ్ళేనంటావా?

(తరువాయి 6 వ పేజీలో)

ఎడిటూరియల్

తెలుగు సినిమా పుట్టి దాదాపు నలభై ఏళ్ళు కావస్తోంది.

ఈ నలభై ఏళ్ళలోనూ ఎంతోమంది ఎన్నో చక్కని చిత్రాలు తీశారు. ప్రజా మోదాన్ని పొందారు. ధనరాసులు పోగు చేసుకున్నారు.

కొంతమంది దురదృష్టవంతులు తాము తమకూ ఉపయోగపడకుండా పరిశ్రమకూ ఉపకరించకుండా పోయారు. మరీ కొందరు నెత్తిన చెంగేసుకుని పోయారు. ఇంకా పోతున్నారు, పోతారు కూడా. వీళ్ళని గురించి సావకాశంగా సానుభూతి చూపడానికి తగిన ఓపిక లేదిప్పుడు మనకు!

చక్కని చిత్రాలు తీసి ప్రజామోదాన్ని సాధించుకుని ధనరాసులు సమకూర్చుకున్న వాళ్ళ సంగతి ఆలోచిద్దాం. ఇందులో మళ్ళీ రెండు రకాలున్నాయి. ఒక రకం వాళ్ళు సంపాదించుకుని నిలవేసుకుని తర్వాతతరం! వాళ్ళకి దాచిపెట్టిన వాళ్ళు. రెండోరకం ఎలా సంపాదించారో అలాగే పోగొట్టుకున్న వాళ్ళు. ఈ రెండు రకాలూ కూడా ఒక రకంగా 'కళ'కు అంతో యింతో సేవ చేసినవే. కళాభి వృద్ధికి పాటు బడ్డవే. పరిశ్రమ విస్మృతంగా పెంపొందడానికి సహకరించినవే. కాదనలేం. ఒప్పుకుందాం.

కె. వి. రెడ్డిగారి చిత్రాల్ని మరచిపోలేం. బి. ఎన్. గారి కావ్యశిల్పాన్ని కలకాలం కళ్ళ ముందు వుంచుకుందాం. ఆదుర్తిగారి అన్నపూర్ణా చిత్రాల్నీ మూగ మనసుల్నీ మరోసారీ మరోసారీ చూసి మురిసిపోదాం. అలాగే యిటీవలి 'సిరి సిరి మువ్వ' దర్శకుడు విశ్వనాథ్‌కూ 'అమరదీపం' దర్శకుడు రాఘవేంద్రరావుకూ కూడా జేజేలు పలుకుదాం!

వీళ్ళందరూ కళకు సేవ చేసిన వాళ్ళు. కళతో బాటు తమకోసం కూడా బ్రతికిన వాళ్ళు!

తాము బ్రతుకుతూ కళను కాపాడుతూ పరిశ్రమలో అభ్యుదయ భావాల్ని ప్రవేశ పెడుతూ కొత్తనటీనటవర్గాన్ని లాక్కొ వస్తూ అన్నిటికీమించిన ప్రజల ప్రగతి గతికి బాటలువేసిన వేస్తున్న మరో వర్గం వుంది. ఈ వర్గం చిరస్మరణీయమైంది. అక్కినేనీ ఆదుర్తీ సుడిగుండాలుతో వేసిన పవిత్రమైన బాటను అందుకుందీ వర్గం. అందుకు ముందుగా ఆ యిద్దర్నీ మరోసారి తల్చుకుంటూ ఆపతాకాన్ని అవిచ్ఛిన్నంగా ఎగరేస్తున్న దర్శకుడు దాసరి నారాయణరావునూ బి. ఎస్. నారాయణనూ నిర్మాత దిడ్డి శ్రీహరిరావునూ మనః పూర్వకంగా హర్షించాలి మనం.

స్వర్గం నరకంతో ఉత్తమ సహజ దర్శకుడుగా ముందుకొచ్చిన దాసరికి ముద్ద బంతిపువ్వు నుంచి పాడవోయిభారతీయుడా వరకూ 'ఏదో శని' కాస్త పీడించినా, ధైర్యంతో కాలాన్ని కళ్ళెంవేసి బంధించి తనను తను కాపాడుకున్నాడు. ఫెయిలయిన ఆ చిత్రాలు సత్తాలేనివని చెప్పలేం గాని ఆ ఫెయిల్యూర్స్‌కు వ్యక్తిగతంగా కొంత బాధ్యతను ఆలోచించుకోగలిగితే ఆయన ఒప్పుకోక తప్పదు. క్రమంగా తననూ పరిసరాల్నీ ప్రజల ప్రవృత్తినీ కూడా అవగాహన చేసుకున్నాడు. 'ఓ మనిషీ తిరిగి చూడు' తో ఆయన వైపు మరోసారి తిరిగి నిలబడింది ప్రజ. చిల్లరకొట్టు చిట్టెమ్మతో సిసింద్రీ అనిపించుకున్నాడిప్పుడు.

మురళీ మోహన్ మోహన్‌బాబు ఈశ్వర్రావు గోకిన రామారావు జయలక్ష్మి వగైరా ఎందరెందరో వెలుగు చూశారు, వెలుగుతున్నారు ఆ ఒక్క వ్యక్తి దీక్ష, దక్షతల కారణంగా!

ఆదుర్తి కారణంగా వచ్చిన కొత్త వారిలో ఒక్క కృష్ణ మాత్రమే వెలుగుతున్నాడు. దాసరి తెచ్చిన, తెస్తున్న, కొత్త నటీనటుల్లో దాదాపు అందరూ మిగుల్తున్నారు. గోకిన రామారావు 'అసాధ్యుడు' అనిపించుకుంటున్నాడుచిట్టెమ్మ చిత్రంతో. మాడా కూడా ముందడుగు వేశాడు నేడు. ఈ ఉద్యమాన్ని అభినందించడానికిముందు మరపురాని మరో మహావ్యక్తి పేరుకూడా విడిచి పెట్టరాదు. ఆయన స్వర్గీయ డా॥ రాజారావు. ఒకే ఒక్క ఫ్లాప్ చిత్రం (పుట్టిల్లు) తీసి దాదాపు అరడజను మంది ఆర్టిస్టుల్ని యిచ్చి చక్కాపోయాడు పరిశ్రమకు! దాసరి తన ఉద్యమంలో తనకూ తనను నమ్మిన నటులకూ తనపైపే చూస్తున్న పరిశ్రమకూ తననుపరీక్షిస్తున్న ప్రజకూ అందరికీ 'బొరా' అన్నట్టు నిలబడుతున్నాడిప్పుడు. ప్రగతి గతికి కారణమయే సహజ సంపదల్ని కథా కథనంలో చక్కగా పొందు పరచడమేకాదు, తనతో బాటు పదుగురు కూడా బ్రతుకు బాటలో ముందుకు సాగాలన్న ధ్యేయం మరింతగా రగలాలి బి. ఎస్. నారాయణలో. అందుకాదర్శంగా దాసరి నిలబడ్డాడు!

తక్కువ బడ్జట్లో కడుచక్కని చిత్రాలు తియ్యొచ్చు, ప్రతి నటీ నటుడూ ఒక్క పాత్రతోనే ఆకాశమంత ఎత్తు ఎదగొచ్చు, తద్వారా పరిశ్రమ గమనాన్ని అటు నుంచి యిటుకు మళ్ళించవచ్చు అని సందేశమిస్తూ సోదాహరణంగా నిలబడ్డ వారందరికీ కాగడా జేజేలు! అక్కుపక్షుల్లా అలనాటి—కొండొకనాటి—బూజుపట్టిన పాత చింతకాయ పచ్చడి చాదస్తాలతో చస్తూ, చచ్చుచిత్రాలు తీస్తూ, మరోసారీ మరోసారీ చచ్చి బ్రతుకుతున్న సాదా నిర్మాతలకు మొట్టికాయ!



పైట జారిన తర్వాత 'పరువు' కాపాడుకుని పదిలంగా బయటపడ్డం అన్నది కలలోని మాట. అందునా అంతబొడ్డూ ఆ కొల్తలూ చూశాక ఎక్కడో 'ఏ మూలో కాస్త మంచితనం దాగున్నవాడు కూడా ఒదిలిపెట్టి పోలేడు. మొదట కాస్త ఇబ్బంది పెట్టినా తర్వాత గుట్టుగా లొంగిపోయి ఒళ్ళు పరుపులా పరిచేస్తేనే తృప్తిగా వుంటుంది ప్రేక్షకుల ప్రాణానికి! 'సింహస్వప్నంలో' చూడచ్చు యీ గున్న ఏనుగు పంటభూముల్ని!

చోటాతార సొంత కథ

(5 వ పేజీ తరువాయి)

అలాటి గుణం లేకుండా కేవలం పాత్ర కోసమూ ఆ పాత్రకు నాలాటిదొకతె పనికొస్తుందనీ ఆదరించి గౌరవించేవాళ్ళని ఒక్కళ్ళని చెప్పగలరా?

నాకు తెలియదు. నిన్నడుగుతున్నాను!

అలాటి సహృదయులు యిక్కడ యిద్దరున్నా చాలు—యిక్కడే వుండిపోతాను వాళ్ళు వేష మిచ్చేంతవరకూ ఎదురు చూస్తూ!

ఫలానా దర్శకుణ్ణి కలుసుకోమన్నాను. కలుసుకున్నావా?

కలిశాను. మీరు చెప్పినట్టు సహృదయుడే ఆ విశ్వనాథ్‌గారు. జయసుధవేషం నాకు ఫిక్స్ చేశారు. కాని నిర్మాత జయసుధే కావాలన్నారట!

మరో దర్శకుణ్ణి కలుసుకోమన్నాను కలుసుకున్నావా?

కలిశాను. ఆయన ఆర్టిస్టుల దగ్గర డబ్బు తీసుకుంటారని విని అందుకు కూడా సిద్ధపడి వెళ్ళి రిక్వెస్టు చేశాను. వాళ్ళావిడ నా పర్సనాలిటీ తనకు అపకారం చేస్తుందనుకుందట—యీ పిల్లను చేరనివ్వద్దని చెప్పిందట!

బలే! అంటే నేను వింటున్న వార్తలు కొన్ని నిజమన్న మాట! ఫలానా ప్రొడ్యూసరు పెద్ద మనిషి, కలవమన్నాను కలిశావా?

అదీ అయింది! రాత్రి పన్నెండు గంటలకు కారు పంపించాడు....!

ఛా! ఛా!

ఏమిటనుకున్నారు మరి! మీరు యింకో పెద్ద నిర్మాతను చూడమన్నారు. ఆయన మాంచి శృంగారం మూడ్‌లో వున్నాడు నేను వెళ్ళేప్పటికి. అడ్రస్ యిచ్చి పొమ్మన్నాడు. తర్వాత కబురొచ్చింది. చిన్న వేషం అన్నాడు. ఈలోగా పదిరోజుల కేంపుకు తనతో బెంగుళూరో బొంబాయో ప్రయాణం కమ్మన్నాడు!

బాగుంది వరస! పైనల్‌గా వెళ్ళిపోవడానికే నిర్ణయం తీసుకున్నావన్నమాట!

ఏంచెయ్యను? అప్పటికీ ఆలోచించాను కొన్నాళ్ళు. ఈ ఒళ్ళు నాది కాదనుకుంటే హీరోయిన్నై పోతానా అన్న అనుమానం మాత్రం అలాగే మిగిలిపోయింది!

అయిపోవడానికి అవకాశమున్న పర్సనాలిటీయేగదా నీది! భయం ధైర్యాన్ని తినేసింది నీలో!

ధైర్యంచేస్తే అది నాఒంటినీ అంతరాత్మనూ ఆత్మాభిమానాన్నీ కూడా తినేస్తే?!—

(అంటూ కాఫీకప్పు చేతికందించింది. పరస్పరం ఒక అభిమానమో ప్రేమో ఏది ఏర్పడింతోగాని కప్పు టీపాయ్ మీదపెట్టి తలుపువెయ్యమని సంజ్ఞ చేశాను కొంటెగా. సిగ్గుపడుతూ తలుపుఘడియవేసింది. మీదకు లాక్కున్నాను ఏదేదో చేస్తూ.........)

"ఇదేగా ఎవడు చేసినా? మరి అకస్మాత్తుగా యిందుకెలా ఒప్పుకున్నావు?"

"ఇదినాయిష్టం. నిజానికి యింతసేపూ మీకబుర్లు నాకిష్టంలేవు. నానిర్ణయం నేను తీసేసుకున్నాను. ఏమీ అడక్కుండా ముట్టుకోకుండా పోతారేమోనని నిరాశపడ్డానుకూడా...."

ఆ తెల్లటి పొడుగాటిపిల్ల మత్తులో మూలిగింది!

వార్తలు వ్యాఖ్యలు

రెండున్నర గంటల సమావేశం

పూర్తికావున్న తన 'కరుణామయుడు' చిత్రంలోని ముఖ్యమైన భాగాలు కొన్నిటిని ఏర్చి కూర్చి జర్మనీలో జరుగుతున్న ఒక ఫెస్టివల్‌కు పంపిస్తున్నాడు విజయచంద్ర. అక్కడ ఆ ఫెస్టివల్‌లో 150 దేశాల చిత్రాలు ప్రదర్శింపబడతాయట. మహాభారతమంతటి భారీ చిత్రం యీ క్రీస్తు కథ. నటీనటులందరూ అవిశ్రాంతంగా నటించారనీ చిత్రీకరణ విధానమూ ఖర్చూ కూడా భారీగానే వున్నాయనీ లోగడ కాగడా చెప్పింది పాఠకులకు. 'కరుణామయుడు'గా (క్రీస్తు) నటించినవిజయచంద్రకు యీ చిత్రం ఖండఖండాంతరాల్లో కూడా కమ్మనిపేరు నిలుపుతుంది. తనచిత్రంలోని కొన్ని భాగాలను జర్మన్ ఫెస్టివల్‌కు పంపుతున్న సందర్భంగా విజయచంద్ర ఒక ప్రెస్‌కాన్ఫరెన్సు ఏర్పాటు చేశారు. ప్రెస్‌కాన్ఫరెన్స్ అంటే ఇంత విజ్ఞాన దాయకంగా విషయ భూయిష్టంగా సరదా సమావేశంగా జరగాలనిపించింది ఆనాటి సమావేశం. విజయచంద్ర కొన్ని వివరాలు చెప్పాక రచయిత మోదుకూరి జాన్సన్ విజృంభించారు క్రీస్తు కథను ఎంత రసవత్తరంగా లాజికల్‌గా చరిత్రకు అనుగుణంగా తెరకెక్కిస్తున్నదీవివరిస్తూ. క్రీస్తు క్రూసిఫికేషన్ చిత్రీకరణకుగాను దాదాపు రెండున్నరలక్షలు ఖర్చవుతుంది. ఇందుకోసం ఆనాటి వాతావరణంతో కూడిన ఒక 'ఊరు' నిర్మిస్తున్నారు. ఏడు నిమిషాలపాట యిక్కడ చిత్రీకరింపబడుతుంది. మోదుకూరి జాన్సన్ రచయిత మాత్రమే కాదు, న్యాయవాది కూడా. అందుకు తోడు బైబిల్‌ను ఓడి వడబోసిన దిట్ట. కాగా పత్రికలవారి ప్రశ్నలకు చక్కని జవాబులు వచ్చాయి ఆయన్నుంచి. ఆయన ప్రసంగం మధ్య కాగడాశర్మ చెణుకులు కడుపుబ్బ నవ్వించాయి. సాధారణంగా అరగంటపాటు కూడా జరగవు ప్రెస్ కాన్ఫరెన్సులు. యీ సమావేశం రెండున్నర గంటలపాటు సాగిందంటే వూహించుకోవచ్చు ఎంత రంజుగా జరిగిందో. 'ఏ పది పదిహేనుమందో వస్తారనుకున్నాను ఇంతమంది పాత్రికేయులు వస్తారనుకోలేదు' అన్నారు ఆనందం పట్టలేక విజయచంద్ర. 'అది నువ్వు సాధించుకున్న మంచి తనం' అన్నారు పాత్రికేయులు!

ఫోర్త్ ఎస్టేట్ కాదు థర్డ్ రేంక్!

తారల పుట్టిన రోజులంటే రోత పుట్టేసింది పాత్రికేయులకు చాలా మందికి. దీప పుట్టిన రోజు జరుపుకుందా మధ్య. ఎవరు వచ్చారో ఎవరువెళ్లారో గుర్తించలేదు. తర్వాత మొన్న జయలక్ష్మి పుట్టిన రోజట. వెళ్ళిన వాళ్ళు అలాగే తిరిగి వెళ్ళిపోయారట! శ్రీదేవి కవితా జరుపుకున్నారు పుట్టిన రోజులు యీ మధ్య. అవీ అలాగే జరిగాయి. కాగా ఎవరిదైనా పుట్టినరోజుకార్డువస్తే బుట్టలో పడేస్తున్నారిప్పుడు అన్నాడు ఓ పాత్రికేయుడు. పైగా యీ తారల్లో కొందరు తమ జీవితాలకు ముడిపడ్డ దర్శకుల్నో నిర్మాతల్నో నెత్తినపెట్టుకుంటారు ఆ సమయంలో. కవిత పుట్టినరోజు దర్శకుడు శ్రీధర్ని దగ్గరపెట్టుకునే జరుపుకుంటుంది. ఆయనే ఆశీర్వదిస్తూ వుంటాడు! దీప పుట్టినరోజు ఆమె తొలిచిత్రం దర్శకుడూ నిర్మాతా జరిపిస్తారు. ఫోర్త్ ఎస్టేట్‌గా వ్యవహరించాల్సిన పాత్రికేయులబ్రతుకును థర్డ్ రేంక్‌గా తీర్చిదిద్దుకున్నారు యీ తారలు! తప్పు వాళ్ళదా—పాత్రికేయులదా? సిగ్గు సిగ్గు!



పొంకాలు పిటపిటలు తక్కువైనా చీరకట్టిన విధానంతోనూ చందమామలాటి ముఖంలో ముత్యాల్లాటి పలువరసతోనూ ఆకర్షిస్తారు కొందరాడపిల్లలు. ఒళ్ళు తక్కువగా వున్న వాళ్ళకే నిజానికి 'సుఖం' ఎక్కువ కావాలి. మగవాడి వయస్సును గురించీ బరువును గురించీ లెక్కచెయ్యరు ఎంత బక్క చిక్కిన పిల్లయినా! 'యమగోల'లో చూస్తారు యీ కాంబినేషన్ను ప్రేక్షకులు!

ఉత్తరాలు

ఎంతభాషాభిమానం!

ఎన్. టి. రామారావుగారు ఏ సభలో మాట్లాడినా తెలుగు భాషమీదా తెలుగుతనంమీదా తనకున్న అభిమానాన్ని ఒలకబోస్తూ తెలుగుభాష చిత్రాల అభివృద్ధిని ప్రభుత్వం యింకా ప్రోత్సాహించాలి అంటారు. తనసొంత థియేటర్లలో మాత్రం తెలుగు చిత్రాలు ప్రదర్శింపబడవు. తాను నిర్మిస్తున్న 'అక్బర్ సలీం అనార్కలి' చిత్రానికి సంగీత దర్శకుడిగా తెలుగువాడు పనికిరాలేదు. ఇదంతా తెలుగు భాషాభిమానమేనా? తెలుగుమీద మమతేనా? ఇదేదని ఏ కృష్ణో శోభన్‌బాబో చేస్తే పేర్లుపెట్టకుండా పరోక్షంగా విరుచుకు పడతారు!

కె. శ్యామ్—హైదరాబాద్

తలనొప్పి రేడియో!

ఆలిండియా రేడియో హైదరాబాద్ యువవాణి వాణిజ్య విభాగములు స్థానికంగా వినిపిస్తున్న ఒకసినిమా హీరోకు స్వంత వ్యవస్థలుగా తయారైనాయి. ప్రతి ప్రోగ్రాములోనూ యీహీరో నటించిన చిత్రాల తాలూకు పాటలే వస్తాయి. సర్వదా యీ హీరోగారి పాటలే వినలేక తలనొప్పితో చస్తున్నారు శ్రోతలు. శ్రోతలు కోరినపాటలు అంటారు రేడియోవారు. కాని నిజానికి శ్రోతలు కోరిన పాటలు రానేరావు. ఒకసారి రేడియో అధికారికి ఫిర్యాదుకూడా చేశాము. ఫలితం లేకపోయింది.... ఫీల్డులో మరోనాలుగు కాలాలు వెలగాలంటే రేడియోని ఉపయోగించుకోవాలేమోమరి! జనతా అధికారంలోనైనా మార్పువస్తుందనుకున్నాము. ఆ ఆశకూడా పోయింది....

ఎస్. ఆర్. కాంతారావు

చిక్కడపల్లి ఎమ్. రాములు

హైదరాబాద్ జి. కోటేశ్వర్రావు

ఎ. పి. రావు

వి. కె. డి. ప్రసాద్

చిత్ర సమీక్ష!

గతకాగడాలో 'అక్బర్ సలీం అనార్కలి' సమీక్ష చదివాను. కడుపుబ్బ నవ్వువచ్చింది. ఆమాకీతెలియని మీ ప్రత్యేక విలేఖరికి అభినందనలు. కృష్ణదేవరాయలమా అక్బర్నూ ఛత్రపతిశివాజీని ఒక చోటికి చేర్చిన యీ ఆమాకీతెలియని విలేఖరి రామారావుగారికంటె ఘనుడు! కృష్ణదేవరాయలు చెట్టుమీదనుంచి అక్బర్ మీదకు దూకాడా! అక్బరు అనార్కలిని తొలిసారిగా తాజ్‌మహల్ బేక్‌గ్రౌండ్‌లో చూశాడా! బాగు బాగు!

ఎస్. ఆర్. అవధాని—రాజమండ్రి

ఎన్నిచిత్రాలని చూస్తారు?

రాను రాను మనతారల్లో పెక్కుతప్పితే నటనకుచెందిన ప్రతిభ సన్నగిల్లి పోతోంది. ఒక్కజయసుధ కాస్తమెరుగు. కాగడా సమీక్షలో రాసినట్టుగా 'అమరదీపంలో' చక్కగా నటించింది. దీపలో ఏనటనా ప్రతిభాలేదు పెద్ద పెద్దవిగా ఎదిగిపోతున్న ఆ రెండూతప్ప. ఆ రెండింటి కోసమూ కొన్నాళ్ళు డబ్బిస్తారేమోగాని ప్రేక్షకులు ఎల్లకాలమూ యివ్వరు. ప్రేక్షకులమోజు మళ్ళీ క్రైమ్ చిత్రాలమీదకు మళ్ళింది. హెలాలూ మాలినీలూ మరో వెలుగు వెలగచ్చు. ఏ సన్నివేశం ఏ సినిమాలోదో గుర్తుండడంలేదు! నెలకు ఆరో ఏనిమిదో వచ్చేస్తున్నాయి కొత్తసినిమాలు. ఇందులో చాలావరకూ గాలిలో కలిసిపోక తప్పదు!

వై. వి. ఎల్. ఎస్. శర్మ—శ్రీకాకుళం



నల్లపూసల గొలుసూ నలిగినట్టున్న సౌష్టవాలూ పెళ్ళయిన పిల్లగా నిరూపిస్తున్నాయి. చూపులో మాత్రం ఏదో కొత్తకోరికా కాస్త ఆలోచనా తొంగి చూస్తున్నాయి. ఎదురింటి కుర్రాడు పదిరోజులుగా పదేపదే చూడగాచూడగా బండి కొంచెం దార్లో పడిందో యేమో! శ్రీ రామానాయుడి చిత్రాల్లో సంభవం కాని సంఘటనఖండవన్నది నిర్వివాదాంశం! 'మొరటోడు'లో చూద్దాం జయసుధకు చెందిన యీ తీపి తీపి చూపెవరికో!

ఊరుమ్మడి బ్రతుకులు ఆ ర్ఘమా! మట్టిగడ్డా!

శ్రీ బి. ఎస్. నారాయణ దర్శకత్వంలో వచ్చిన 'ఊరుమ్మడిబ్రతుకులు' చిత్రాన్ని గురించి గతసంచికలో శ్రీ యర్రమిల్లి నరసింహం ప్రశంసించారు.

ఆ చిత్రానికి ఎవార్డు వచ్చింది. చిత్రం విడుదలై దాదాపు రెండు మాసాలు 'రన్' అయిపోయాక మొన్ననే మద్రాసులోని కొంతమందికి చూపించారాయన. ఆంధ్రదేశంలో ఎలా పోయిందో ఎంత లాభమొస్తుందో చెప్పలేంగాని శ్రీ నారాయణ ఒకటి రెండుసార్లు రష్యా వెళ్ళొచ్చిన తీరు స్పష్టంగా కనబడిందిందులో. పల్లెటూళ్ళ కామందులూ పేదవాళ్ళ యిబ్బందులూ కళ్ళకు కట్టినట్టు సహజాతి సహజంగా కనబడ్డాయి. కామందుల స్త్రీలోలత్వం గురించే కాకుండా పేదవాడి నిత్యజీవిత నరకాన్ని కూడా చూపగలిగివుంటే చెప్పగలిగివుంటే 'చర్విత చర్వణం'గా కాకుండా యింకా ఆదరణ లభించి వుండేది.

ఈ చిత్రం అటూయిటూగా మూడు నాలుగు లక్షల ఖర్చుతో పూర్తయిపోయింది. యీ నటీనటుల దగ్గర నటనంటే ఏమిటో నేర్చుకోవాలి చాలామంది ఎస్టాబ్లిష్డ్ సినిమానటీనటులూ సామ్రాట్టులూ చక్రవర్తులూ!

మద్రాసులో 'షో' వేసినప్పుడు నారాయణను ప్రశంసిస్తూ యం. బి. శ్రీనివాస్ యిటువంటి ఆర్టు పిక్చర్లనూ ఉత్తమ చిత్రాల్నీ బడ్జట్ చిత్రాల్నీ ఆదర్శంగా తీసుకోవాలి పరిశ్రమ అన్నారు. నిజమే!

కాని, విడుదలైన రెండు నెల్లదాకా మద్రాసులో ఎవరికి చూపించారట శ్రీ నారాయణ తన చిత్రాన్ని! కనీసం పత్రికల వారికి కూడా చూపలేదే! చిత్రం చూసి వీళ్ళు బాగుందని రాస్తే ఎంత బాగుండలేదని రాస్తే ఎంత అన్న అహం కాదా అది! అహం పెరిగినచోట సత్ప్రయత్నానికి రాణింపు ఎంత వుంటుంది గనక? పరిశ్రమలో పదిమందికీ చూపించివుంటే కొందరికైనా ఎలాటి చిత్రాలు అవసరం దేశానికి అన్న బుద్ధి వచ్చి వుండేదేమో!

శ్రీ నారాయణ ప్రతిభను ఆమోదిస్తున్నాం. కాని ఆయన ఆ చిత్రంలో నటించిన నటీ నటులకే ఉపకరించలేకపోయాడు, దేశానికి ఆదర్శం అంటే ఎలా ఒప్పుకుంటాం! ప్రేక్షకుల్ని విభ్రాంతుల్ని చేసిన వీళ్ళంతా ఎవరు? వీళ్ళ పేర్లేమిటి? అన్నదైనా తెలియకుండాచేశాడు. ఒక్క మాధవి విజయభాను తప్పితే తాగుబోతుగానూ హీరోగానూ కామాందులుగానూ నటించిన మహానటులెవరు అన్నది తెలియలేదు! ఇదీ శ్రీనారాయణ వాళ్ళకు చేసిన న్యాయం! కొత్తవాళ్ళతో ఆర్టుచిత్రాలు తియ్యడం ఒక్కటే ఆదర్శం అనిపించుకోదు, కనీసం వాళ్ళ ప్రతిభకు కాస్త పబ్లిసిటీ జరిగినప్పుడే ఆదర్శం అవుతుంది. చిత్రం విడుదల చేసి బయట పారేసుకుంటే లాభనష్టాల బిజినెస్ అవుతుందేగాని పర్పస్ నిలబడదు. మహత్తరంగా నటించిన "ఊరుమ్మడి బ్రతుకులు" తారాగణానికి మా సానుభూతి. చిత్రం నిర్మించిన 'కామందులకు' తిరస్కృతి!

ఎవార్డు వచ్చిందన్న సంతృప్తి లేదు!

ఉత్తమకథా చిత్రంగా ఎవార్డు సాధించుకుంది 'పెళ్ళికాని పెళ్ళి'. దీని రథసారథీ దర్శకుడూ ఆదిరాజు ఆనంద మోహన్. తొలి ప్రయత్నంలోనే ఎవార్డు ను[illegible] సాధించుకున్నాడంటే యిలాటి నివురు గప్పిన నిప్పులెన్నివున్నాయో పరిశ్రమ అట్టడుగున పడి అనిపిస్తుంది. ఎవార్డు వచ్చిందన్న తృప్తి, అంతో యింతో జనానికి కూడా నచ్చిందన్న సంతృప్తి తప్పితే మరో "అసలు" సంతృప్తి ఏదీ మిగల్లేదు పాపం ఆనందమోహన్‌కి. ఎంత చక్కటి పబ్లిసిటీ జరగాలి? ఏవిధంగా విడుదల కావాలి?' అన్న తపన దహించి వేసిందాయన్ను. కనీసం, ఖర్మ కాకపోతే నాలుగు మంచి థియేటర్లయినా పడ్డాయా? అన్న ఆవేదనలో పడిపోయాడు. ఈ చిత్రం ఆనంద మోహన్ ఎంత ఉత్సాహంతో మొదలు పెట్టాడో, మొదట్నుంచీ అన్నీ కష్టాలూ చిరాకులే వచ్చాయి. ఈయన బుక్ చేసేప్పటికి యీ హీరోయినుకు ఇదొక్కటే చిత్రం. కాని పూర్తయేదాకా 'ఆమెతో ట్రబుల్సే'! అదో పెద్ద రగడ! ప్రొడ్యూసర్స్ కౌన్సిల్లో కంప్లయింట్సు! జడ్జిమెంట్లు!!

ప్రఖ్యాత వాస్తుశాస్త్రజ్ఞుడు శ్రీ బి. ఎన్. రెడ్డి అధినేతగా వుండగా ఎందుకిన్ని కష్టనష్టాలకు గురైంది యీచిత్రం అన్నదే మీమాంస! 'అసలు సినిమా తియ్యడం అంటే యేమిటో ప్రాక్టికల్‌గా రుచి చూశాను'అన్నాడు ఆనంద మోహన్, పూర్ణామే నేజరుగా కొన్నేళ్ళు పనిచేశాక!

కాళిదాసుకు జుర్మానా!

నిప్పు రవ్వలు

ఈసినిమా బాగుందిఅనో బాగుండలేదు అనో మర్నాటికి తేల్చిచెప్పేసే ఆంధ్ర ప్రేక్షకులు 'ఖైదీకాళిదాసు' విషయంలో పెద్ద కన్‌ఫ్యూజ్ చేసిపారేశారు పరిశ్రమను. మొదటిరోజు చాలా బాగుందన్నారు. రెండోరోజు బాగుండలేదన్నారు. మూడోరోజు బాగుందన్నారు. నాలుగోరోజు ఛా ఛా అన్నారు. ఆయిదోరోజు మళ్ళీ బాగుంది అన్నారు. తర్వాత తేల్చేశారు బాగుండలేదని! బాగుంది అన్నరోజుల్లో చాలాబాగుంది అంటున్నారనుకుని నిర్మాతలు దినపత్రికల్లో పూర్తిపేజీ ప్రకటనలు యిచ్చేశారు బోరవిరుచుకుని. శోభన్‌బాబు కూడా ఆనందపడ్డాడు తన సీజన్ కాస్త మారిందనుకుని. రాగాపోగా అందర్నీ కన్‌ఫ్యూజ్ చేసిపారేశారు ఆంధ్ర నట ప్రేక్షక మహాశయులు. ఇంతకీ చెప్పేదేమిటంటే 'బాగుందన్న' వార్తవచ్చిన ఆనందంలో పూర్తిపేజీల ప్రకటనలు యిచ్చేసి నష్టపోయారు! ఏవిధంగా?!

నిర్మాతల సంఘం రూల్సు ప్రకారం విడుదలనాడుతప్ప ఏ నిర్మాతా తదుపరి ప్రకటనలు పూర్తిపేజీ యివ్వరాదు. అందరి పబ్లిసిటీ ఒక క్రమపద్ధతిలో సాగాలన్న ఆశయంతో సంఘం యీ రూలును ప్రవేశపెట్టింది. ఖైదీకాళిదాసు నిర్మాతలు రూల్సును ఉల్లంఘించిన నేరానికి 'పబ్లిసిటీకోసం అదనంగా ఎన్నివేలు ఖర్చుపెట్టారో అంతకు రెట్టింపు' జుర్మానా విధించింది సంఘం! రేపు లాభాలసంగతి దేవుడెరుగ్గాని ప్రస్తుతం జుర్మానా చెల్లించక తప్పలేదు! ఇదంతా ప్రేక్షకుల చలవ!



మొదళ్ళూ మూలలూ ప్రధానకళాకేంద్రాలు. ఏది కనిపిస్తే మగవాడు ముగ్ధుడౌతాడో యీ రోజుల్లో ప్రతి పదమూడేళ్ళ పిల్లకీ తెలిసిపోయింది. నిఖార్సైన వయస్సులోవున్న జయప్రద ట్రిక్కులెన్నో నేర్చింది యీ మధ్య. 'ప్రాణం హాయిగా వుండాలంటే రోజూ ఎనిమిది ఔన్సులు యూరిన్ త్రాగాల'న్నారు మన ప్రధాన మంత్రి. అదేమో మనకు తెలియదుగాని ఆడపిల్లల మూలల్లో పట్టే చెమట శృంగారసమయంలో అరఔన్సు సేవించడం మంచిదన్నాడు వాత్సాయనుడు! తన దగ్గరెంత [illegible]స్తాకుందో చు[illegible]త్తోందిక్కడ '[illegible] ంగోల'లోని జయప్రద!

నిర్మాతలకు టెలిఫోన్లు లేవు!

శోభన్‌బాబుకు ఓచిన్న థియేటరు వుంది మద్రాసులో. అందులో ప్రెస్ షోలూ ట్రేడ్‌షోలూ వేసుకుంటూ వుంటారు నిర్మాతలు డబ్బుచెల్లించి. ఇది మొన్నమొన్నటిదాకా ఎయిర్ కండిషన్డ్ థియేటరు. ఎ. సి. వుందిగనుక ఫాన్సు ఫిట్ చెయ్యలేదు. రానురాను ఎ. సి. పోయింది. ఫాన్సులేవు! ఏమిటీ దుస్థితి మనకూ థియేటరుకూ కూడా అనుకుంటున్నారు అనేకమంది. ఎ. సి. థియేటరులో ఎ. సి. లేకపోతే ప్రేక్షకుడికి ఎంతయిబ్బందో గుర్తించి కనీసం పదిఫాన్స్‌అయినా ఏర్పాటు చేయించమని శోభన్‌కు ప్రేక్షకుల తరపున కాగడా మనవి. లేదా తలో ఫామా తెచ్చుకురమ్మంటే తెచ్చుకొస్తారు పత్రికల వాళ్ళు. యీసారి బ్రీఫ్‌కేసులు మానేసి తలోఫానూ ప్రెజంటుగా యిమ్మని అడుగుతారు కృష్ణంరాజును! సుక్షత్రియుడు గనుక 'లే' దనడం అతడి జాతకం కాదు!

శోభన్‌బాబు ఎ. సి. థియేటరు దుస్థితి గురించి మాట్లాడుకుంటూండగా అక్కడకు ఒకనటుడు వచ్చాడు. ఆ నటుడి టెలిఫోను మూడుమాసాల నుంచి పనిచెయ్యడంలేదు. బహుశా టెలిఫోన్ డిపార్టుమెంటుకు డబ్బు కట్టలేకనో, అప్పుల వాళ్ళ బెడద జాస్తీ అయిపోయో అయివుండవచ్చు! ఏమండీ, మీఫోన్ ఎందుకుపోయింది? అని అడిగాడు ఓజర్నలిష్టు ఆనటుణ్ని! 'శోభన్‌బాబుతో సినిమా తీశాను' అన్నాడు ఆనటుడు! గొల్లున నవ్వారు ఆ ఏకాంతపు చెణుకు విన్న నలుగురూ! 'పాపం యీయనకేకాదు ఘట్టమనేని గారికి కూడా పోయింది' అన్నాడు పక్కనున్న మరో గడుగ్గాయి! ఆయనా శోభన్‌తో సినిమా తీస్తున్నాడట!

ఈ తమాషా విట్స్‌వల్ల శోభన్ అంతస్తు పడిపోదు. కాగా సరదాగానే తీసుకోవాలి ఆయనకూడా!



నాలుగు రోజులు కవ్వించి కవ్వించి రెచ్చగొట్టి రెచ్చగొట్టి ఒంటరిసమయం చూపి అడిగేసి వుంటాడు ఆ అదృష్టవంతుడెవరో. మండు వేసవిలో చిరుజల్లుకు ఒళ్ళు విచ్చుకుని సెగలుచిమ్మే నడిరోడ్డులా పరవశించిపోతో[illegible]ది పిల్ల తప్పించుకుందుకు ప్రయత్నిస్తే వెనకనుంచి వాటేసుకుంటే....అమ్మో [illegible]ంత బాగుంటుంది....అన్న థ్రిల్ ఏదో ఏర్పడి వుండాలి యీశారదలో! 'ఇంద్రధనుస్సు'లో!

మద్రాసుకు మానిక్‌రావు ఆగమనం!

ఆంధ్ర దేశపు సమాచార మంత్రి శ్రీ మానిక్‌రావు ముచ్చటగా మూడు రోజులు మద్రాసు ఫిలిం పరిశ్రమలో గడిపి వెళ్ళారు యీమధ్య. వివిధశాఖలు లాంఛనంగా విందులు ఏర్పాటు చేశాయి. ఈ యాత్రకు చెందిన ప్రత్యేకమైన వార్తలూ విశేషాలూ ఏమీవినబడలేదు కొందరి హడావిడి తప్ప!

ఒక్కొక్క షూటింగుకు ఒక లక్ష లాభం!

దొంగలకు దొంగలో అజ్జా జనార్దనరావు దగ్గర విశృంఖల సెక్స్ విన్యాసాల్ని దంచిపారేసిన అగాధ జనతా సుందరి 'ప్రేమ'కు పెద్ద డిమాండొచ్చేసింటప్పుడు పరిశ్రమలో. 'ప్రమాదం' అన్నారు తమిళులు. తమిళంలో 'ప్రమాదం' అన్నమాట మెచ్చుకోలుకు వాడతారు. 'రొంబ ప్రమాదం' అన్నారు తర్వాత. తమిళులు ప్రమాదమూ రొంబప్రమాదమూ అన్నారంటే ఆతార తొలిసంవత్సరం పదిలక్షల వర్తు అనక తప్పదు. తెలుగువాళ్ళు అవకాశమిస్తారేగాని కనకవర్షం కురిపించలేరు. అది తమిళులకే చెల్లింది. జయమాలిని సడన్‌గా 'నీరసిల్లిపోయింది' యీ జనతా సుందరి రాకతో. ఒళ్ళంటే యిలా వుండాలి, ఆడపిల్లంటే యిలా వుండాలి, పెదవులంటే యివి, ఎత్తులంటే యివే అంటున్నారందరూ! త్రిమూర్తి వారు యీపిల్ల నెక్కణ్ణుంచి తెచ్చారోగాని ఆమె రెండు నిమిషాల షూటింగులకోసమే మూడు సార్లు చూశామని రాస్తున్నారు ప్రేక్షకులు! ఒక్కొక్క షూటింగు విలువ ఒక లక్ష అంటోంది పరిశ్రమ!

విష్ హెర్ ఆల్ గుడ్ లక్!

జమున వున్నట్టుండి స్లిమ్ అయింది. నిజంగా జమున అనుకోలేము ఒకచోట తారసపడితే. ఎవరా అమ్మాయి అని అడగవలసి వచ్చింది పక్కనున్న వాళ్ళని. సరిగ్గా పదిహేను పద్దెనిమిదేళ్ళ పిల్లలా సన్నని నడుంతో నాజూకైన ఎత్తులతో విభ్రాంతి పరచింది. ఏం చేసిందో యేమో, ఆసౌందర్య పోషణ రహస్యం బిక్కచిక్కిపోతున్న జయప్రదకూ లావెక్కిపోతున్న తదితర తారలకూ చెబితే బాగుండును. నడుం మీద వయస్సు కారణంగా ఆమధ్య కనబడ్డ ముడతలూ, ముఖంలో ముదురుతనం అన్నీపోయాయి. అక్కరు భార్య పాత్రలూ యిప్పుడామె ధరిస్తున్న తదితర పాత్రలూ యింత నాజూగ్గా వుండనక్కరలేదు. కాని ఆమె ప్రస్తుతపు హీరోయిన్లకు పోటీయా అన్నట్టుగా ఎందుకని యింత చిన్నారి చిట్టి పిల్లగా మారగలిగిందో అనూహ్యం!

నిప్పు రవ్వలు

కమ్యూనిస్టుల్లో కూడా జనతా వాళ్ళున్నారు !

గడుసు అమ్మాయిలో ఒకపాట వుంది. అది మద్యనిషేధానికి చెందిన ప్రబోధం. అల్లురామలింగయ్య బొద్దొచ్చాక పాడతాడు "తాగొద్దురా" అని! మద్యనిషేధం తమ జీవితలక్ష్యమంటున్న జనతా మంత్రులు దీనికో చిన్నదో పెద్దదో ఎవార్డు పారెయ్యొచ్చు! "తాగొద్దురా" అన్న యీపాట రాసింది మోదుకూరి ఝాన్సన్. సంగీతం సమకూర్చింది తాతినేని చలపతిరావు. దర్శకుడు ప్రత్యగాత్మ. రచయిత బొల్లిముంత. చూసింది జర్నలిస్టులు(కాగడా శర్మతోసహా!) ఎవరికి వాళ్ళే ఘనాపాఠీలు! చెప్పింది తీసిన వాళ్ళకోసం (అల్లురామలింగయ్య!)కాదు. కేవలం ప్రజలకోసం. వాళ్ళు బాగుపడడంకోసం! కమ్యూనిస్టుల్లో కూడా జనతా వాళ్ళున్నారు!

ప్రచారానికే కాదు అపచారానికి కూడా !

ఒకసారి పత్రికలవారి సమావేశం ఏర్పాటుచేసినప్పుడు 'యమగోల' నిర్మాతలు అందులోని కథ కొంతకొంతగా వివరించారు. ఆ తర్వాత బుద్ధిమంతులైన పత్రికలవాళ్ళు యీకథ అలనాటి 'దేవాంతకుడు' చిత్రానికి కాస్తదగ్గరగా వుంది అనుకున్నారు. అన్నారు. పరిశ్రమలో పదిమందికీ చెప్పారు. 'దేవాంతకుడు' నిర్మాతలు కొత్తప్రింట్లు వేయించారు. 'యమగోల' మీద విడుదల చేస్తారట! పత్రికలవాళ్ళు అప్పుడప్పుడు ప్రచారానికి బదులుగా 'అపచారానికి' మాత్రమే ఉపకరిస్తారనడానికి యీ నిదర్శనం చాలదూ! 'దేవాంతకుడు' హీరోకూడా రామారావే. రాగాపోగా మళ్ళీ ఓ ప్రచారం బయలుదేరింది మధ్యలో. దేవాంతకుడులో రామారావు హీరో అనీ, యమగోలలో రామారావు కూడా వున్నా హీరో స్టేటస్ సత్యనారాయణకే దక్కుతుందనీ ప్రచారం! ఏసత్యనారాయణకు ఎంత దక్కినా హీరో అన్నపేరున్నది రామారావుకే గదా! ఈ రీజన్స్ చిత్ర విజయానికి అభ్యంతరం కాకుండా వుంటే చాలు!

సినిమాల్లో రాజకీయాలు !

ఇందిరాగాంధీ అరెస్టుకుముందు జయప్రకాష్‌నూ మొరార్జీదేశాయ్‌నీ సంజీవరెడ్డిగార్నీ కలుసుకుని వచ్చింది. రిజల్టు, అరెస్టుఅయి కూడా బయటపడింది. చిన్న మేజస్ట్రీటు పెద్దకేసు కొట్టిపారేశాడు! కాగా అవసరం ఏర్పడ్డప్పుడు 'అపోనెంట్సు'ను కలుసుకుని ఆశీర్వాదం పొందడం యీకాలంలో పెద్దరాజకీయం. ఈరాజకీయాన్నే విజయనిర్మల కూడా తూచా తప్పకుండా అనుసరించిందీమధ్య. శ్రీరామానాయుడు చిత్రం ప్రారంభం సందర్భంగా ఓసారి అటుపోయి నాగేశ్వర్రావుగార్ని పలకరించి వచ్చేసింది. ఆయన నాతో ఎప్పుడు తీస్తావు పిక్చరు అని అడిగేశారు! తనంత ప్రతిద్వంద్వి ఎదురుగా పలకరించడానికి వస్తే అలా అడగడం సభ్యత. ఆమె కూడా చెప్పేసింది 'త్వరలోనే' అన్నట్టుగా. దాసరినారాయణరావు దర్శకత్వంలో పనిచెయ్యాలని వుంది, చెయ్యాలనివుంది అనేవాడు. ఇప్పుడు చేసేస్తున్నాడుకూడా. విజయనిర్మల దర్శకత్వంలో చెయ్యాలన్న కోరికకూడా త్వరలో తీరిపోక తప్పదు. ఆ తర్వాత చేస్తే గిస్తే పద్మాలయలోనే చెయ్యాలన్న నిర్ణయానికి రాగలిగితే మరీ మంచిది!



ఆడపిల్ల వెడల్పైన పెదవులు దీర్ఘకాలిక సంతృప్తిని సమకూరుస్తాయి పురుష పుంగవులకు. అంతకు తగ్గట్టు బ్లౌజు కూడా మరింత బలంగా ఎదిగితే ఆ రాత్రి తిరిగి తెల్లారకూడదనిపిస్తుంది. ఆ మధ్య కొన్ని చిత్రాల్లో పల్చబడిపోయిన యీ ఎత్తులు మళ్ళీ ఎలా ఎందు కింతగా ఎదిగాయన్నది 'దొంగలకు దొంగ'లో చూడండి!

అక్కినేనిలో ఏర్పడ్డ కొత్త కలత !

అక్కినేని హైదరాబాదును 'తెలుగు సినిమా రాజధాని'గా మారుస్తానన్న సంకల్పంతో వెళ్ళారక్కడికి. మధ్యలో అనేక అపశృతులూ అడ్డంకులూ ఏర్పడ్డాయి. కొన్నాళ్ళు మద్రాసులోనేవుండి నటించాడు కూడా. వెంగళ్రావుగారి హయాంలో బ్రహ్మాండమైన 'సహకారం' లభించింది తెలుగు ఫిలిం పరిశ్రమకు. అవకాశాన్ని చక్కగా వినియోగించుకున్నాడు. పేరంతా తన ఒక్కడికే దక్కిపోతోందన్న అపోహను మరింతగా రగిల్చాడు రామారావులో. కాగా ప్రభుత్వ ఆర్థిక సహకారంతో రామారావు కూడా ముందడుగు వేసేశాడు. రామారావు స్టూడియో రామారావు చిత్రాలకే వినియోగ పడుతుంటే, అక్కినేని స్టూడియో నలుగురికీ ఉపయోగపడుతోంది. తన చిత్రాలు ఫెయిలవుతున్నా 'తనవాళ్ళను' మరోసారి బాగా ఆకర్షించాడాయన తనతో చిత్రాలు తియ్యడానికీ, అవికూడా తన స్టూడియోలోనే తియ్యడానికీ. అవసరానికి పనికొచ్చే డిప్లమసీ, రాజకీయం ఆయనకు తెలిసినంతగా మరొకరికి తెలియవు.

శ్రీ రామారావు తన స్టూడియోలో తన చిత్రాలే తీసుకుంటున్నా వాటిద్వారా బాగా 'ఆదా' చేసుకుంటున్నారు. స్టూడియో రామారావుకు 'లాభసాటి' అయింది. బయట నిర్మాతలవల్ల వచ్చే ఆదాయంతో కేవలం స్టూడియోని మాత్రం మెయిన్‌టైన్ చెయ్యగలుగుతున్నారు అక్కినేని. అంతకుమించి లబ్ధి లేదు. పైగా యీ మెయిన్‌టైన్ చెయ్యడమన్నదీ రెగ్యులర్‌గా నిర్మాతల్ని ఆకర్షించడమన్నదీ దైనందిన జీవితానికి చెందిన పెద్దతలనొప్పి అయిందాయనకు. రేపెప్పుడైనా ఆంధ్రదేశంలో ఆంధ్ర చలనచిత్ర పరిశ్రమను నెలకొల్పిన మూలపురుషుడన్న పేరు రావచ్చునేమోగాని, నేడుమాత్రం 'యెందుకొని తెచ్చుకున్న తలనొప్పియిది' అన్న కలతమాత్రం తప్పదు. రెగ్యులర్‌గా స్టూడియోకు వర్కులేకపోతే జేబులోది తెచ్చి ఖర్చుపెట్టాలి పైగా! అదిగాక తీసుకున్నఅప్పుకు ప్రభుత్వానికి ప్రతి సంవత్సరమూ ఇన్‌స్టాల్‌మెంట్సు కట్టాలి. స్టూడియో 'ఫీడింగ్' సరిగా లేకపోతే తను నటించి సంపాదించుకునేది తెచ్చిపోసి దాన్ని 'ఫీడ్' చెయ్యాలి! ఇది యిలావుండగా తమూ ఆయనా ఒకటనుకున్నప్పట్నుంచీ ఆయనప్రభ వెలిపోతోందే తప్ప ఆ 'కొత్త స్నేహం' వల్ల తన ఆధిక్యత పెరిగిందన్నదేమీ కనబడ్డంలేదు! బ్రదర్ బ్రదర్ అంటూనే ఆయన స్టెప్ బై స్టెప్ పైకెళ్ళిపోయాడు. వెళ్ళిపోతున్నాడు. తను మాత్రం దిగజారిపోతున్నాడు. పైగా అప్రతిష్ఠ—ఆయన తనమీద భరోసా పెట్టుకున్న 'చాణుక్య చంద్రగుప్త' మరింత కలతకు కారణమైంది. పైకినవ్వుతూ కనబడడమూ పదిమందిని నవ్వించడమూ అలవాటైన మనిషిలోని యీకొత్తకలత కొట్టొచ్చినట్టు కనిపిస్తోంది అస్మదాదులకు!

శోభన్‌బాబు సమాధానం

'ఏమిటీ వరస ఫ్లాపులు? ఎన్నాళ్ళిలా వస్తాయి మీ చిత్రాలు' అని కాగడాశర్మ ప్రశ్నిస్తే 'ఖైదీకాళిదాసు బాగాపోతుందని మీరేగా చెప్పారు? పోవడంలేదు-దానికి నేనేంచెయ్యను? నేనూ బాగాపోతుందనే అనుకున్నాను' అంటాడు శోభన్‌బాబు! ఖైదీకాళిదాసు శోభన్‌బాబునునిలబెడుతుందనుకున్న వాళ్ళలో శర్మకూడా ఒకడు. కాని అలాజరగలేదు. మానవుడు దానవుడు చిత్రాన్ని హిట్‌చేసిన ప్రేక్షకులు దీన్ని అలా ఒప్పుకోం అన్నారు! ఏంచేస్తాడు శోభన్! 'కొన్నిచిత్రాల్లో కథను కథగా తీసుకుంటే అబ్బే ఏముంది యిందులో అనిపిస్తుంది. కాని బుర్రున్న దర్శకుడిచేతుల్లో పడితే ఆ ఏమీలేని కథలోనే ఏదో విపరీతమైన అందం కనిపిస్తుంది. అలాగే బ్రహ్మాండమైన కథను అట్టర్‌ఫ్లాప్ చెయ్యగల ప్రజ్ఞానిధులుకూడా లేకపోలేదు. ఏ చిత్రానికి ఏ రూపు వస్తుందన్నది పూర్తయి చూపినతర్వాతనేగదా చెప్పగలం' అన్నది ప్రస్తుత సమస్యకు సరైన జవాబు! రేపట్నుంచి యీ జవాబును శోభన్‌వల్లె వేసుకుని అభిమానులందరికీ చెప్పాలి. అప్పుడు రెండోప్రశ్న వేసి బాధించలేరు ఎవరూ! నిజం కూడా అంతే. అమరదీపం కృష్ణంరాజు నుంచి కాకుండా మరొకరి నుంచి వచ్చివుంటే ఫ్లాపే గదా!

సిసింద్రీలు

'ఏం! తెగరాసేస్తున్నాయి పత్రికలు పీగురించి?'—నవ్వుతూ అడిగింది పొద్దు తిరుగుడుపువ్వు ముఖం.

'రాసుకోనియ్! వాళ్ళ వేళ్ళే నెప్పెడతాయ్!'—

'గవర్నమెంటే నువ్వు, నువ్వే గవర్నమెంటట?'

తెల్ల గుమ్మడికాయంత అయింది ఆ నల్లటి ముఖం నల్లటి కళ్ళలోంచి సగర్వంగా చూస్తూ.

'అమ్మా, షాట్ రెడీ' అన్నాడు అసోసియేట్. నల్లటి కళ్ళు లోపలకు పోయాయి.

'దీనికేం పొగరే.' — అంది పొద్దు తిరుగుడు పువ్వు.

'ఆది సరేగాని దీనికంటె మనం అందగత్తెలంగదా! మనదగ్గరకు రాదేమే గవర్నమెంటు?

చెక్క ముఖం వేసిందో చిక్కు ప్రశ్న!

'ఏముంది? మనం అందుకోసం ప్రయత్నించడం లేదు. వాళ్ళు దొరికినదాంతో తృప్తిపడిపోతున్నారు!'

టక్కున విప్పేసింది అంత చిక్కు ప్రశ్ననూ ప్రొద్దుతిరుగుడు పువ్వు!

* * *

'గోకిన రామారావు గొప్పగా చేశాడు చిల్లరకొట్టు చిట్టెమ్మలో—' ఓ కేరక్టర్ యాక్టర్ సర్టిఫికెట్టు!

'నాకేంబాధ, లేదబ్బా—నేను ఆఫ్ట్రాల్ హాస్యనటుణ్ణి. పోతే అతగాడివల్ల నీకూ గోపాలానికీ పోవచ్చు నాలుగు పిక్చర్లు!!

పడగవిప్పినట్టు వెర్రి నవ్వుతో బుస కొట్టింది నల్లనాగు!

* * *

'అమరదీపం ఎలావుందయ్యా'

'బాగా పోతోంది. కృష్ణంరాజు అదృష్టవంతుడు!'

'కృష్ణంరాజుకంటె నువ్వు అదృష్టవంతుడివి!'

'అదేమిటి?'

'అంతేమరి! అయ్యా! ఆ సారధిగాడు అందులోకూడా కన్నప్పలో పొడిచేసిట్టు పొడిచేసివుంటే ఆడియన్సు నిన్నుపొడిచే మందేవాళ్ళు యీడిహాస్యం యింక మా కొద్దని. కాస్తలో తప్పిపోయింది నీకో ఘోరమైన యాక్సిడెంటు. మంచి కేరక్టరు చేతికిస్తే పాతికేళ్ళక్రితం ప్రింటయిన పాత కాగితం నలిపినట్టు నలిపి నుసిచేసుకున్నాడు—దురదృష్టం అంటే అంతేగదా మరి!'

నవ్వుతూనే మూలిగాడు గోపాలం!

* * *

'ఎవత్తే ఆ ప్రేమ! నీకుపోటీగా వచ్చింది! ప్రొడ్యూసర్లందరూ దానింటికే పోతున్నారటిప్పుడు?!

'వాంతొచ్చిందనుకో దానిడాన్సూ కదల్లేవి ఆ కదలికలూ చూస్తుంటే. యీ మగాళ్ళకి ఓ టేస్టంటూ నిలకడగా ఏడవదు!'

'నీకెందుకే జయా అంత అసూయ? ఇది దాని సీజను. నిన్నటిదాకా నువ్వు వెలగలేదూ—

ఇప్పుడు మాత్రమేమిట్టి! అమ్మతో ఖచ్చితంగా చెప్పేస్తాను, నాలుగురోజులు పూర్తిగా రెస్టిచ్చెయ్యమనీ లేకపోతే వాళ్ళమ్మ రేపు నీకంటె రెట్టింపు లావెక్కిపోతుందనీ!'

'అదీ యవ్వారవంటే! యాపారలక్షణం అంతే మరి!'—మేకప్‌లో మీసం పెట్టుకుంటూ ఓ విసురువిసిరాడు గోపాలం!

* * *

'మనకు పిల్లలు పుడితే వాళ్ళతోకూడా నటిస్తారట మన హీరోలు!'

'ఆ...! రారమ్మని ఓపదిమందిని కనేసి కూర్చుందుకు మనం మగాళ్ళమా ఏమిటి?'

'అదేమిటే! మగాళ్ళు కనడమేమిటి?' లేకపోతే వాళ్ళ దురాశ కాకపోతే మనం కంటా వేమిటి?'—ఆవలిస్తూ నీరపిల్లిన పైట బిగలాక్కుంది ఓ జయ.

'ఎందుకింత డిస్కసను! ఆర్నెల్లలో కనిచ్చేత్తాం, పెద్దయాక పనికొచ్చే ఎగ్రిమెంట్లు కనీసం ఓయాభై రాసిచ్చెయ్యమనండి'— ఇందుగల డందులేడని సందేహము వలదన్నట్లుగా వస్తూ వస్తూ వింటూవింటూ పుటుకున ఓసలహా విసిరి చక్కాపోయాడు గోపాలం!

* * *

'కాఫీ తాగండి'

'కాఫీ తర్వాత! ముందునువ్వు!'

'అమ్మో! నాకు భయం'

'భయమెందుకు. తాగేసినతర్వాత కప్పు కడుక్కోవడం లేదూ!

'నేనుకూడా కాఫీ కప్పేనంటారా!'

'ఇందులో కొచ్చింతర్వాత అంతేమరి. ఎంతమంది తాగలేదీకప్పుతో ?'

'పేపర్లోనే అనుకున్నాను, మామూలుగా కూడా యిలాగే మాట్లాడతారా మీరు?'

'మామూలుగా మాట్లాడితే ఆర్నెల్లదాకా తేలదీ గొడవ'

కిలాకిలా నవ్వింది ఓ సరూ పైటమీద చెంగు సిగ్గుతో కళ్ళకడ్డం లాక్కుని!

'ఎంతమంది అయారు ఇలా?'— కప్పుకున్నకళ్ళు కాస్త తప్పించి కొంటెగా అడిగింది,

'ప్లేన్ పైకిలేచిపోతుంటే మాట్లాడుతూ కూర్చోవడం మనకలవాటు లేదు—'

సినిసింద్రీలు

చేతులు బిజీ అయిపోయాయి. చీర వేవిక్కడుండను మొర్రో అంది!

* * *

'మిమ్మల్ని నమ్మాను. గాడిదను చేశారు. వరం రోజులక్రితం వాళ్ళొచ్చి ఆ కేరక్టరు ఫిక్స్‌చేసి పదివేలు ఎడ్వాన్సు యిస్తారని చెప్పారు. ఇప్పుడా కేరక్టరు ఆ గుమ్మడికాయ చెక్క ముఖాని కెలా పోయినట్టు?'

"ముందలా చెప్పారు. వాళ్ళు ఎందుకు నిర్ణయం మార్చుకున్నారో నేనెలా చెప్పగలను?"

'మీరేగా డైరెక్టరు?'

'మాటిచ్చి నీకు అన్యాయం చెయ్యడం తప్పని చెప్పాను సున్నితంగా. తర్వాత నన్ను తీసేశారు!'

షాట్‌కి రెడీఅయిన బాటంలా కమ్మగా తెరుచుకుంది బంగారం నోరు!

* * *

'నాన్నా, నేను పగలూ రాత్రీ కష్టపడి సంపాదించడం, అదంతా తగలేస్తూ రోజూ పదిమందితో నువ్విలా తాగడం నాకు నచ్చలేదు. ఛీ! ఛీ! నాకు బొత్తిగా ప్రైవసీ లేకుండాపోయింది'—పైవిరెండూ పడగలెత్తి బుసకొట్టగా పైట దులిపి ఓ చీదు చీదింది తార.

'నాకు తెలియని ప్రైవసీ నీకెలా వస్తుందే పిచ్చి సన్నాసీ' — అన్నాడు నలుగురూ నవ్వుతుండగా గ్లాసు నోటికి చేరుస్తూ నాన్నగారు!

* * *

'నేను నలభై అడిగాను. ఆయన ముప్ఫై యిస్తానన్నాడు. నాబడ్జట్టు అంతే అన్నాడు. నసేమీ నేనొప్పుకోలేదు. భూషణం ఒప్పుకున్నాడు. ఇప్పుడు చెప్పండయ్యా ఇండస్ట్రీలో మా యిద్దర్లో ఎవరికి జాస్తీ డిమాండున్నట్టు?'—నిలేపి మంద లించాడో నిర్మాతను గోపాలం!

* * *

'నువ్వు చేసుకుందామనుకున్న వాణ్ణి ఆది చేసేసుకుంటే నువ్వెలాగే వూరుకున్నావు?' -చిలిపిగా అడిగింది ఓలక్ష్మి.

'ఆమెను చేసుకుందామనుకున్నవాడు నే నొప్పుకుంటే పెళ్ళీ గిళ్ళీ లేకుండా ఏడాదికి పదిలక్షలిస్తానన్నాడు. పెళ్ళాడితే పదిలక్షలొస్తుందా?'— నల్లగుమ్మిడికాయ తెల్ల కళ్ళు సగర్వంగా చెప్పాయి జవాబు!

* * *

'నాకోసం నాకూతురికి వేషం యిస్తానన్నావు. ఇప్పుడు అదికావాలంటావేంటి? వావీ వరసా వుండద్దూ?'—గోధుమరవ్వ నంచులు చీదరంగా అడిరాయి.

ఒక్కక్షణం ఆగివెంటనే అడిగేశాడు హాశ్య నటరాజు 'నాతమ్ముడితో నీకూతుర్ని ఎందుకు ఒదిలేశావు?' అని!

'అన్నయ్యా! ఇప్పుడాపిల్లకి రెండో నెల. పుట్టబోయేది నీకు కూతురైనప్పుడు తల్లి ఏమౌతుందట?' గదిలోంచి బైట పడుతూ సమస్య తేల్చేశాడు తమ్ముడు!

* * *

'ఏవే! టిక్కర్ బ్లాక్‌లో అమ్ముతున్నావట! వ్యాపారం బాగుందా?'

'ఏం చెయ్యనే! నాకా మార్కెట్ లేదు, ఆరూపంగానైనా వచ్చిపోతున్నారు కొంత మంది. ఆర్నెల్లక్రితం ఇంటద్దికూడా కట్టలేక చచ్చాననుకో!' — నిజం కక్కేసింది మీనాక్షి!

* * *

'అన్నివిధాలా కోపరేట్ చెయ్యాలంటున్నారు. నాశక్తివంచన లేకుండా నటిస్తాను. తక్కిన కోపరేషను ఏమిటో ఆ వివరాలు అమ్మతో మాట్లాడండి. ఆ డిపార్టుమెంటు పూర్తిగా ఆవిడదే' —సుమకోమల సాష్టవాలు కలకల్లాడిస్తూ జవాబిచ్చింది!

* * *

'ఓ పెద్దమనిషి ఓ పత్రికలో నాకొత్తలన్నీ తెలుసుకున్నాట్ట. ఓడ్రెస్ కుట్టించి తెచ్చి అమ్మతో మాట్లాడుకుని ఆరాత్రి నాకు వేసుకుని చూపి మురిసిపోయాడు పాపం! పత్రికలవల్ల ప్రయోజనం లేదంటే ఒప్పుకోలేనే'—ఆనందంలో ఆ రెండూ మరింతగా పొంగాయి!

కిష్కింధ

హాస్యరస రాజకీయ పక్షపత్రిక

తొలి సంచికకంటె రెండోసంచిక అసాధారణంగా పుంజుకుందని అభినందిస్తున్నారు పాఠకులు. తొలి సంచిక మీద నిర్మొగమాటంగా విమర్శలు విసిరినందుకూ, రెండోసంచిక సంపూర్ణ సంతృప్తిని సమకూర్చిందంటూ, మూడో సంచిక మరింతగా బాగుండాలన్న ఆశను వ్యక్తం చేసినందుకూ కృతజ్ఞులం. అన్నిచోట్లా ఏజంట్లఆర్డర్లు పెరుగుతున్నాయి. కాగా ఏజంట్లు (ఇంతవరకూ ఆర్డర్లు పంపనివారు) తమకు కావలసిన కాపీలకు ఆర్డర్లూ పైకమూ యీ ప్రకటన చూసిన తక్షణం పంపాలి లేకపోతే కాపీలు లభ్యం కావు.

ఎట్టి పరిస్థితుల్లోనూ కాపీ 1కి రు. 2.50 లు డిపాజిట్ లేనిదే కాపీలు పంపడం జరగదని ప్రతి ఏజంటూ గుర్తించాలి. అవసరం అనుకున్నచోట్ల ఏజన్సీ మార్పులుకూడా జరుగుతాయి. ఏజన్సీలేని ప్రాంతాలలో డిపాజిట్ పంపిస్తూ స్థానిక ఏజంట్లు ఆర్డరు పంపవచ్చును.

—సర్క్యులేషన్ మేనేజర్

ఎడిటర్స్ మెయిల్

(4 వ పేజీ తరువాయి)

కొండవేటి బాలయ్య—సీతారాంపురం

దేశం బాగుండాలంటే మద్యపాన నిషేధం అవసరం అనీ, మద్యపానానికి అలవాటు పడ్డ పత్రికలవారు దాన్ని వ్యతిరేకిస్తున్నారనీ అన్నారు ప్రధానిమొరార్జీ. మీజవాబు?

మద్యపానం ఒక్కటే వ్యసనంకాదు. ఆలోచిస్తే అతిగా చేసేది ప్రతీదీ వ్యసనమే. మూత్రం తాగమనీ ఒంటికి రాసుకోమనీ కూడా చెప్పారాయన!

ఎస్. అర్. అవధాని—రాజమండ్రి

ఓ సూర్యనారాయణపురంలో ఓ యింటికి వెళ్ళాను. పదిహేడు పద్దెనిమిదేళ్ళ పిల్ల వుంది. బాగుంది ఎర్రగా నున్నగా బొద్దుగా మాంచి పెళ పెళ్ళాడే లంగా ఓణీల్లో. అక్కడే ఇంకో ఆమె వుంది. ముప్పయ్ రెండేళ్ళు వుంటాయి. చాలా పొడుగ్గా వుంది. సన్నంగా వుంది. మనిషి కూడా నలుపు. అందగత్తెల్లో జమకాదు సరిగదా నాకంటె చాలా పెద్దది. కాని ఎందుకో ఈ రెండో ఆమెనే ఎన్నుకున్నాను. మొదటి పిల్ల వెక్కిరిస్తూ వెళ్ళిపోయింది ఎందుకామె వెక్కిరింపు? ఎందుకీ సెలక్షన్ చేసుకున్నాను? చెప్పగలరా?

మీ శక్తిమీద మీకు నమ్మకం జాస్తీ. వళ్ళో కళ్ళో పొడుగో ఏదో ఎక్కడో లాగేసి వుంటుంది మిమ్మల్ని. గోదారి యీదాలన్న కోరికున్నవాడు కొనేటితో సరిపెట్టుకోలేడు. పైగా వయస్సులో పెద్దది గనుక సిగ్గంతగా ప్రదర్శించదు. ఎలా కావలిస్తే అలా కోపరేట్ చేస్తుంది. అభిరుచికీ వయస్సులకీ సంబంధంలేదు,సుఖానుభూతికి సైజులు అడ్డం రావు!

దొంగలకు దొంగలో అర్జా జనార్ధనరావు దగ్గర అర్ధనగ్నంగా అదర గొట్టేసిన ముద్దుగా బొద్దుగా వున్న 'గంగాళం' ఎలా వుంది మీకు? ఎంత బలం కావాలబ్బా మగాడికి యీామె దగ్గర అనిపించింది. ఒకే మనిపించింది?

బొద్దూ బలం అడ్డం కావు మగాడికి. కడవంత గుమ్మడికాయకూడా కసుక్కున తెగుతుంది వాటం చూసి వేటు వేస్తే! అంతంత ఒళ్ళున్న పిల్లలు అప్పుడప్పుడు,సన్నంగా శలాగ్గా బక్కనక్కలా వుండే పదహారేళ్ళ పిల్ల పెట్టినంత శ్రమకూడా పెట్టలేదు. టైమ్ వచ్చేప్పటికి డన్‌పిల్లోబెడ్‌లా తనది కాదన్నట్టు మెదలకుండా పడుకుంటుంది!

ప్రొహిబిషన్ స్ట్రిక్టుగా పెట్టేస్తున్నారు. ఇంక మీరు మందు గురించి రాయకూడదు?

పేరు మారుద్దాం! దానికేముంది? ఆర్మీవాళ్ళకి కూడా ప్రొహిబిషన్ వర్తింపచేస్తాం అంటున్నారు ప్రొహిబిషన్ లీడర్లు. మీ కామెంట్?



పెళ్ళాం అయుండదు. మొగుడూ పెళ్ళాలయితే యింత సరికొత్త కాంక్షలు కనబడవు. ఆరితేరిన 'ప్రతిభ' కనిపిస్తోందా పిల్ల ముఖంలో. అనుభవాల హద్దుల్ని పక్కకి సరిపడా పరిచెయ్యగల పడతి పొందే పొందన్న సత్యమేదో చూపించబోతున్నాడు మనకు 'మనుషులు చేసిన దొంగలు'లో కృష్ణంరాజు!

అదేదో అది ఖచ్చితంగా జరిగిన రోజునే యీదేశం కరక్టుగా బాగుపడే రోజు వస్తుంది. ఎత్తుకుపోతే సీతనే ఎత్తుకుపోవాలన్న రావణుడి 'అశయం' గుర్తుకొస్తోంది!

ఆంధ్ర దేశాన్ని పాలిస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వం కదా! మరి సెంటర్ చెప్పే జనతా పోలసీ ప్రకారం ప్రొహిబిషన్ పెట్టేస్తాం అంటారేమిటి?

మనిషి ఎంత గొప్ప వాడైనా 'సెంటర్'కు లొంగిపోకతప్పదు!

సినిమా తారలకు 'తమకంటూ' కొన్ని సొంత కోరికలు వుంటాయా?

వాళ్ళూ మనుషులే. వుంటాయి. కాని రెగ్యులర్ యాక్టివిటీ సొంతానికి చెందిన కోరికను చంపేస్తూ వుంటుంది!

తారలు ఆత్మహత్యలు చేసుకుంటూ వుంటారు. అంత డబ్బూ పేరూ వుంటుంది కదా! ఎందుకా పాడుపని?

జీవితంలో ఎన్ని సాధించుకున్నా ఏదో తీరని అసంతృప్తి ఏడిపిస్తూనే వుంటుంది మనిషిని. ఆ అసంతృప్తి యిక తీరదనుకున్నప్పుడు 'ఎందుకీ బ్రతుక'నిపిస్తుంది కొందరికి. మన దేశపు తారల ఆత్మహత్యలకు అమ్మలూ వారి ఆంక్షలూ మాత్రమే కారణాలు!

అక్క కూతుర్ని పెళ్ళాడవచ్చు. దాన్ని మేనరికం అంటారు. పెళ్ళాం అక్క కూతురు కూతురితో సమానమంటారు. ఏమిటీ మోసం గురూజీ?

అలా అనకపోతే పెళ్ళానికి పోటీగా ప్రతి మగాడూ సొంత కొంపల్లోనే మరికొన్ని సర్దుబాట్లు చేసేసుకునే ప్రమాదం వుంటుంది. కట్టుకున్న దాని శ్రేయస్సును కోరి సంఘం చేసిన ఒకరకం ఏర్పాటది!!

పరాయి ఆడదాన్ని కన్నెత్తి చూడని వాణ్ణి పరమ బుద్ధిమంతుడని మెచ్చుకుంటారు. తెగ తిరిగేవాణ్ణి రసిక స్రామాట్టు అంటారు. ఇంతకీ ఎవరు చెడ్డవాడు?

పరాయిదాన్ని కన్నెత్తి చూడని వాడు ఉత్తముడు. ఛాన్సు మరొకడికిస్తాడు గనుక! తను చెయ్యడానికి ధైర్యం లేక చచ్చిపోయేవాడు చేస్తున్న వాణ్ణి చూసి రసిక సామ్రాట్టు అంటాడు. తనకూ చెయ్యాలనే వుంటుంది లోలోపల. ధైర్యంచాలదు!

పెద్దిరెడ్డి గణేష్‌బాబు—హైదరాబాద్

జమునకు పరపతి వుందట. ప్రభాకరరెడ్డి ఒప్పుకున్నారు! ఏమంటారిప్పుడు?

ఆడదాన్ని జయించాననుకున్నవాడు యింతవరకూ పుట్టలేదు. ప్రభాకరరెడ్డి కూడా మామూలు మగవాడే!

బట్టతల పేడిమూతి కళ్ళజోడు యితనేనా కాగడాశర్మ అంటే అంది ఒకప్రౌఢ మీ ఫొటోచూసి?

నన్నా నాగేశ్వరావునా ఆమెచూపింది! పొరబాటు పడుంటుంది!

రామారావునూ జమునసూ వేసి తెలుగులో 'బాబీ' తీస్తే ఎలావుంటుంది?

మనవాళ్ళకి ఆమాత్రం సైజులుండాలి. ఆపైన తర్వాత బయటకువస్తుంటే అడుగడుక్కీ చెప్పులకీ ఫ్లోర్‌కీ మధ్య రగడ జరుగుతూనే వుంటుంది!

శ్రీనివాస్ తీస్తానన్న (ఆంధ్రపత్రిక) అక్కినేనితో సినిమా ఏమైనట్టు?

ఆంధ్రపత్రికలో వున్నంతవరకే ఆ ఆదరణ! మనలోమనమాట, అందులోంచి తగ్గించింది కూడా ఆయనేనట!

సయ్యద్ అబ్దుల్‌నబి—కరీమ్‌నగర్

అందగత్తె కనిపిస్తే ఎంతబాగుందిరా అనుకుంటూ అటే చూస్తారు మగవాళ్ళు. అందగాడు కనిపిస్తే ఆడదికూడా అలాగేచూడాలి గదా! చూడదెందుకని?

మగాడికంటే ఎక్కువే చూస్తుంది కళ్ళప్పగించి వెనక్కి వెనక్కి తిరిగి!

టి. ఎస్. ఆర్ శర్మ—మచిలీపట్నం

మన సొసైటీలో ప్రతియిల్లూ ఒక లైసెన్సుడు వ్యభిచార గృహమే అంది నవలా రచయిత్రి ముప్పాళ రంగనాయకమ్మ కామెంట్‌ప్లీజ్?

అంతావిడ అలా అన్నతర్వాత కాదని ఎలా అనగలం చెప్పండి! ఎన్నాళ్ళనుంచి సాగిస్తోంది ఆవిడ ఆ వృత్తి!

ఒకపురుషుడికి పరస్త్రీమీదా ఒకస్త్రీకి పరపురుషుడిమీదా వ్యామోహానికి బలమైన కారణం ఏమిటి?

వెరైటీ కావాలన్న వాంఛ సమస్తజీవుల్లోనూ వుంటుంది. ఒక్కొక్కకాలంలో మనిషి ఒక్కొక్క ధర్మసూత్రాన్ని చెప్పాడు అందర్నీ సమీకరించి దానికి 'సంఘం' అని ఓముద్రగుద్ది! తుమ్మెద పదిపువ్వులమీద వాల్తేనూ పువ్వు పదితుమ్మెదల్ని ఆకర్షిస్తేనూ ఆనందిస్తున్నాం నేడు కధలూ కవితలూ రాసుకుంటూ!

పరాయివాడితో పేచీపడితే అర్ధరహితమైన భాష వస్తుంది. అంతరాత్మతో పేచీపడితే పుట్టుకొస్తుంది కవిత. మీలో యీ అల్లకల్లోలానికి కారణం!

టోటల్ రివల్యూషన్ రావాలన్న జయప్రకాష్‌కు ముఖ్యశిష్యుణ్ణి కావడం! ఆయనచెప్పే 'టోటల్' లో మరో అంశం చేర్చబడితేతప్ప అది 'టోటల్' అవదు!

ఎడిటర్స్ మెయిల్

విలబడి అర్ధంటుగా పనిచేసెయ్య వలపిన అవసరం ఎప్పుడైనా ఏర్పడిందామీకు ?

ప్రతిమగవాడికీ ఏర్పడుతుంది ఎప్పుడో అప్పుడు. నేను ఎక్సెప్షన్ కాదు. యధాతధంగా ఉపక్రమిమిస్తే మధ్యలో 'అతగాడు' ఒచ్చెయ్యవచ్చు. అందుకని కిటికీతలుపు మూసేసి కాస్తకనిపించేలా తెరిచిపెట్టి వీధిగుమ్మంకేసి ఓకన్ను పారేసి పని జరిపేసుకోవాలంటే అదొక్కటే మార్గం !

చేసేది చిత్రహింస, పొందేది సుఖం అంతేనా ?

మనపెదవి మనం కొరుక్కుంటే హింస. అదే మరొకళ్ళు కొరికితే సుఖం. సుఖాలకు చెందిన హింస లోంచే పుట్టింది యీసృష్టంతా !

బచ్చు మనోహర్—కర్నూలు

పతియే ప్రత్యక్ష దైవమంటారు గదా ! మరి పరోక్షపు దైవమెవరు ?

కళ్ళముందు కనిపించనిది పరోక్షం. అది ఎవరికి వాళ్ళకే తెలుస్తుంది !

కత్తి పదునా కన్నెపిల్ల చూపు పదునా ?

లోపల్లోపలకు దూసుకుపోతే కన్నెపిల్లే పదును. ఎప్పటికీ ఆరని దెబ్బ అది !

నిరుద్యోగ సమస్య పరిష్కారానికి మీ సలహా ?

పోలిటిక్స్ యీజ్ ది లేస్ట్ రిసార్ట్ ఆఫ్ ఎ స్కౌండ్రల్ అని ఏనాడో చెప్పారు. అదొక్కటే మార్గం !

ఎమ్. రాజేశ్వరరెడ్డి—కడప

మాట్లాడితే మా అమ్మ మా అక్క అంటూ వుంటారు తారలు. తల్లులూ అక్కలూ అంతగా గుప్పిట్లో ఎలా పెట్టుకోగలుగుతున్నారు తారల్ని ?

అయిదు రూపాయలు కావలసినా అమ్మ యివ్వవలసిందే వీళ్ళకి. రాక్షసుడు కూతుర్ని విషకన్యగా మార్చినట్టు మొదట్నుంచీ అలవాటు చేస్తారీ పద్ధతి!

తారల పట్ల ఇంట్లోవాళ్ళు ఎలా వ్యవహరిస్తూ వుంటారు ? ఆ వాతావరణం ఎలా వుంటుంది ?

వేళకి షూటింగుకు తీసుకువెడుతూ వుంటుంది అమ్మ. షూటింగు అయిపోగానే భద్రంగా కొంపకు తెచ్చుకుంటుంది. ఈలోగా మరో పిన్నమ్మ 'వ్యాపార' తరంగాల్ని చూసుకుంటుంది. వేన్నీళ్ళూ చన్నీళ్ళూ ఆప్యాయంగా అన్ని ఏర్పాట్లూ చకచకా జరిగిపోతూ వుంటాయి. ఫలానా వాడు వచ్చాడు మాట్లాడిరా అని పంపిస్తూ వుంటారు అవసరాన్ని బట్టి. అవసరంలేని వాడైతే 'నిద్రపోతోంది' అనో షూటింగుకు వెళ్ళిందనో చెప్పేస్తారు.



విజయవాణికి అభ్యంతరం లేదన్నది సగం వగంగా తేలిపోయింది. బొత్తిగా తలుపులు తెరిచిపెట్టి పైట పట్టుకోవడం జరిగినప్పుడే యిష్టమున్నా కొంచెం యిబ్బందిగా ఫీలవుతుంది ఆడదన్నది. పిల్ల విగ్రహంకంటె సారధిలో ఆకలే ఎక్కువగా కనిపిస్తోందిక్కడ. తలుపులు మూస్తాడో మూయ్యకుండానే క్రింద పారేస్తాడో "ఆణిముత్యాలు"లో చూద్దాం !

టాయ్ లెట్బూ చీరలూ ఫామ్లీప్లానింగ్ పిల్సూ రాత్రికి రెండు మూడు గ్లాసులూ ఓ సీసా అన్నీ సిద్ధంచేస్తారు. పొద్దున్నే మళ్ళీ నిద్రలేపి వేన్నీళ్ళ స్నానం చేయిస్తారు. మళ్ళీ షూటింగు వుంటే భద్రంగా తీసుకుపోతారు. డబ్బూ దస్కం అంతా అమ్మ పేరిటో అక్క పేరిటో మాత్రమే వుంటుంది !

నాకీ మధ్యే పరిచయమైంది కాకలుతీరిన పాతికేళ్ళ ప్రౌఢ. బాగాచదువుకుంది. బ్రహ్మాండమైన తెలివి గలది. వ్యవహారం ఎలా ప్రారంభించమంటారు? గైడెన్స్ ప్లీజ్ ! ?

కాకలు తీరినది అన్నారు. ప్రౌఢ అన్నారు. బ్రహ్మాండమైన తెలివిగలది అన్నారు. బాగాచదువుకుంది అన్నారు. ఇన్ని లక్షణాలున్నచోట స్ట్రెయిట్ వేరేషనే మంచిదెప్పుడూ. మంచి ముహూర్తం చూసుకుని ఒంటరిగా వున్నప్పుడు చటుక్కున చెప్పెయ్యండి 'నువ్వు నాకు కావాలి' అని. మీరు చెప్పిన లక్షణాలన్నీ నిజమైతే ఏమీ అనదు. అనుకోదు. ఇష్టమైతే పైట కాస్త బిగలాక్కొని అదోలా చూస్తూ ఓ నవ్వు నవ్వుతుంది. ఆ తర్వాత మీ ఓపిక. సపోజ్, ఇష్టంలేకపోతే లేదని చెప్పేస్తుంది — అప్పడిగితే నా దగ్గరెక్కడుందని చప్పరించేసే స్నేహితుళ్ళా. ప్రమాదం వుండదు ! గో ఎహెడ్ !

ఎన్. జయరాం బాబు—మిర్యాలగూడెం

అసలు యింతకీ దీప వయస్సెంత ?

పెద్దమనిషి అయాక ఆడదాని వయస్సు ఎంతైనా ఒకటే. నలభై ఏళ్ళదాకా పదహారేళ్ళే అనుకోవచ్చు !

కే. వెంకటేశ్వర్లు—సూరత్

మనకు స్వరాజ్యం వచ్చాక సూరత్‌లో ఎన్నడూ చూడనంతమంది ప్రజలు వచ్చారు ఇందిరాగాంధీ మీటింగుకు. గంట ఆలస్యంగావచ్చినా దాదాపు గంటసేపు ఆమె ఉపన్యాసం విన్నారు శ్రద్ధగా. కామెంట్ ప్లీజ్ ?

భయంగావుంది నాకు !

కె. ఎస్. రావు—రాజోలు

పనిపిల్లమేలు పనిపిల్లమేలు! పదేపదే రాస్తున్నారు. పనిపిల్లలంటే అంతలోకువ పనికిరాదు. పేగులుతోడేస్తారు తల్చుకుంటే. ఏమంటారు ?

ఈరంకి శర్మ పేగులుతోడలేదు సరి కదా వందరోజులు చూస్తున్నారా చిత్రాన్ని! మధ్యలో నన్నెందుకు ఆడిపోసుకుంటారు ! ఏదోచేసినవాడు చేసిపోగా తలుపు తెరిచిన వాడికొచ్చిందన్నటు !

మావూళ్ళలో పనిపిల్లలు చురకత్తెలు. మీ రాతలు చదివితే రైలెక్కి చక్కావస్తారు మీఅంతు చూడానికి. ఒప్పుకుంటారా ?

ఛస్తే ఒప్పుకోను. అవి మీవూళ్ళు కావు. నావూళ్ళు. మనవూళ్ళలో అసలు పనిపిల్లలే వుండరు— వ్యవసాయ కూలీలు తప్పితే. మస్తర్‌లో ప్రతి రోజూ పనికొచ్చేసినట్టు వారంచివర అన్నీ ఇంటూలు పెట్టేసి నాలుగు రోజులే పనిచేసిన దానిక్కూడా వారం కూలీ కొలిపించేశాను కొన్నాళ్ళు !

అందరాడవాళ్ళకీ ఒకే 'సరుకు' వుంటుంది. అటువంటప్పుడు పెళ్ళాలతో ఏడవలేక కొంతమంది పరాయిపిల్లలు కావాలని ఏడుస్తారెందుకు !

ఆమాటకొస్తే అసలు ఓ పెళ్ళాంకూడా ఎందుకు ? బాత్‌రూము చాలదూ ! రోజూ ఓ కూర వేసుకుని తినకూడదూ! ఓ చొక్కా చాలదూ ! !

కె. కె. శాస్త్రి—అమలాపురం

ఇక్కడ ఒకపొలంలో పనిచేసుకుంటున్న పిల్లను చూశాను. రంగు చామనచాయ. కాని సౌష్టవాల్లో సినిమాతారల్ని మించి వుంటుంది. నవ్వుతుంటే కె. ఆర్. విజయలావుంటుంది. నడుస్తుంటే జయసుధకి కదిలినట్టు కదులుతాయి. పెళ్ళికాలేదు. కామాందు కొడుకు ప్లానేస్తే ఛీ ఛీ పొమ్మంది. ఇంక నేనెంత ? ఎడ్వైజ్ ప్లీజ్ !?

వాంఛఅన్నది వన్‌వే ట్రాఫిక్ అయినప్పుడు ప్రయోజనం వుండదు. అటు నుంచికూడా కదలాలి ఆబండి. అందుకు తగ్గ ఆలోచన చెయ్యండి. కొన్నాళ్ళు రోజూ తారసపడుతూ బుద్ధిమంతుళ్ళా తలవంచుకుని పోతూవుండండి. 'ఎంత మంచివాడీకుర్రాడు' అనిపించుకోవాలి. ఆబండి కదిలిందా ఆ తర్వాత మీదే అదృష్టం. ఫర్లాంగుకో రెండు పొలం గుడిసెలూ గడ్డివాములూ వుండనే వుంటాయి పెట్టనిగోడలుగా. అడుగగునా పంట బోదెలు వుండనేవుంటాయి. ఆకలిబాగుంటుంది. కసరత్తు క్రమంగా సాగితే ఆరోగ్యమూ బాగుంటుంది, సినిమా తారల దగ్గరేముంది నా బొంద !

ఎడిటర్స్ మెయిల్



అంచం ఆడదానికి ప్రధాన శత్రువు. దెబ్బమీద దెబ్బతీస్తూనే వుంటుంది అది. దెబ్బలు తినితిని ఒళ్ళు నలిగి నలిగి మనస్సు విలవిలా తన్నుకుంటుందొకనాడు. వికలమైన ఆ మనస్సుకు కాస్త ఓదార్పు సమకూర్చగల వాడే మొనగాడు, నిజమైన మగాడు. అతడిలో సాక్షాత్తు దేవుణ్ణి చూసుకుంటుంది అలాటి ఆడది. క్రీస్తు కారణంగా పవిత్రతను పుంజుకున్న యీ పతిత వెన్నిరాడై నిర్మల. క్రీస్తు పాత్రను అనూహ్యంగా నటిస్తూ నిర్మాణ రథ సారధిగా వ్యవహరిస్తున్న విజయచంద్రు 'కరుణామయుడు' వర్ణచిత్రంలోది యీ రసవద్ఘట్టం!

మందలపురోశయ్య—బండ్లవారిపాలెం

నలభై యేళ్ళు వస్తేనేగాని తారలు పెళ్ళిళ్ళు చేసుకోరు. కారణం?

వయస్సున్నప్పుడే గదా సంపాదించుకోవాలి! కొంతమందికి పెళ్ళయిన తర్వాత కూడా సంపాదించుకోవచ్చు నన్న అనుమతి లభిస్తే చేసుకుంటూనే వున్నారు!

రేపో మాపో సంజయ్ అరెస్టు. మరి రుక్సానా సంగతి?

వెనక ఒకప్పుడు నేను ఓ పెద్ద డాక్టర్ దగ్గర ఆరుమాసాలు కాంపౌండరుగా వున్నాను. నన్నుపిల్చి డాక్టరు ఫలానా ఆవిడకు యింజక్షన్ చేసి రమ్మన్నారు. ఆమె అచ్చు రుక్సానాలా వెల్లకిత్తలా పడుకుంది ఇంజక్షన్ చెయ్యటానికి చెయ్యి నాకందిస్తూ. నాకుమతిపోయింది. ఆ వెడల్పులూ ఎత్తులూ రంగూ ప్రౌఢతనం పరవశింపజేశాయి. ఇంజక్షన్ వున్న చెయ్యి ఆశతో ఒణకడం మొదలెట్టింది. అదోలా చూశాను ఆమెలోకి. అర్థంచేసుకుని ఇంజక్షన్ లాక్కుని టీపాయ్‌మీదపెట్టి మీదకు లాక్కుంది. రుక్సానా అరెస్టు కూడా అలాగే జరగవచ్చు!

దొంగలకు దొంగలో మొదటిరాత్రి జయప్రదతో పడుకున్నప్పుడు (కృష్ణ) డబుల్ బెడ్ విరిగి పోతుంది. జయప్రదలో ఏమంత బలం వుందని విరిగి పోయినట్టు?

ఆడదాని బలహీనతా లొంగుబాటూ మగవాడి బలాన్ని రెట్టింపు చేస్తుంది. ఇంజన్ స్పీడులో పడ్డప్పుడు రాడ్ అయినా విరగవచ్చు బెడ్ అయినా విరగవచ్చు. ఇది ప్రింటింగ్ ధర్మశాస్త్రం!

కృష్ణుడు మేనత్తఅయిన రాధను ఎలా వలలో వేసుకున్నాడు? వీరి ప్రేమ ఆదర్శం ఎలా అయింది మనకు?

అద్దెకున్న కుర్రాడు అరుగుమీది గదిలో ఒంటరిగా కూర్చుని వుంటాడు సావిట్లో రేడియో దగ్గర కూర్చున్న సావిత్రి తనకేసి అదోయిదిగా చూస్తుంటే తనూ చూస్తూ. మధ్యలో ఆఎత్తుల మీద పైటజారిపోతే జారిపోయిందని అదోలా సంజ్ఞచేసి వుంటాడు ఆవిడ కాస్త సిగ్గుతో చిరునవ్వుతో సర్దుకుంటుండగా. ఆమెగారి మొగుడు ఆఫీసుకు వెళ్ళడం, అత్తగారు సాయిబాబా సందర్శనానికి పోవడం, బయట హోరున వర్షం కురుస్తూండడం, యిల్లంతా మసకచీకట్లో పడడం, తను తప్పటడుగులు వేస్తూ గదిలోంచి సావిట్లోకి నడవడం, ఆమెలేచి కాస్త సిగ్గుతో కొంచెంభయంతో నంగి నంగిగా గోడచాటుకి చేరడం, ఇతగాడు తలుపుమయ్యడం, ఆమెగారు బెడ్ రూములోకి దారితీసి దాక్కోవడం, ఇతగాడు లటుక్కునవెళ్ళి నించున్న పాటున గోడకుజార్లేసి అక్రమించేసుకోవడం, పై నుంచిక్రిందకీ క్రిందినుంచి పైకి బుసలుకొడుతూ పాకిపోతుండడం. ఆతర్వాత డబుల్ కాట్ 'ఫటా' మని విరిగిపోవడం ఎన్నో జరిగిపోయుంటాయి తొలిఘట్టంలో. తనకన్న వయస్సులో కాస్త పెద్దదై 'జ్యూసు'న్న దాన్ని తగులుకున్నవాడు కృష్ణుడేకాదు, మీరైనా నేనైనా అక్కడే ఛస్తాం! 'చచ్చేంత ప్రేమ' ఎక్కడున్నా అది ఆదర్శమేగదా!!

బొలుసాని అంజిబాబు—జగిత్యాల

నటి సునందిని తల్లితో పోట్లాడి పదవ అంతస్తు మీదినుంచి క్రిందకు దూకి ఆత్మహత్య చేసుకుందట. ఏ విషయంలో అయుంటుంది ఆ పోట్లాట?

తల్లికి యిష్టం లేకుండా కనకదుర్గతో కలిసి రెండో ఆట సినిమాకి పోయొచ్చిందట! తల్లి కెందుకు ఆమె సినిమాకి వెళ్ళడం యిష్టంలేదు, ఆమె సినిమాకు వెళ్ళడంలో తప్పేమిటి అన్నవే ప్రశ్నలు!

ఇందిరా గాంధీని అరెస్టు చేశారు. కోర్టు విడుదల చేసింది. జనతావాళ్ళ మెదళ్ళు పనిచెయ్యడంలేదా?

మొదళ్ళున్న వాళ్ళ మెదళ్ళే సరిగ్గా పని చేసి చావడంలేదు. ఇక మొదళ్ళన్న వెప్పుదో చచ్చిన వాళ్ళ మెదళ్ళ గురించా ఆలోచిస్తున్నారు మీరు!

పి. శేఖర్—ఏలూరు

నాగేశ్వర్రావు రాను రాను మరీ భట్రాజు అయిపోతున్నాడు రామారావుకు. కామెంట్ ప్లీజ్?

పడిపోతున్న వాడికి పడిపోకుండా ఒక ఊత అవసరం. ఊత బలంగా లేకపోతే దానికే ప్రమాదం! చూద్దాం!

తంజావూరు రాజేంద్రప్రసాద్-గూడూరు

దొంగలకు దొంగ చిత్రంలో పిట్టంత జయప్రదను పడుకోబెట్టుకుని కృష్ణ ఒక్కరాత్రికే బ్రహ్మాండమైన మంచాన్ని విరగ్గొడతాడు. సాధ్యమేనంటారా?

ఆడది పిట్టంత వుందా ఏనుగంతా వుందా అన్నది సమస్యకాదు. మామూలు సమయంలో మంచంకాదు కదా చిన్నకర్ర విరవమనండి చూద్దాం! ఆ సమయమూ మగవాడి ఎమోషనూ అటువంటివి. అడ్డుగా నిలబడ్డదేదీ ఆగదు ఫటుక్కుమంటుందే తప్ప! అంతమంచం విరిగిందేగాని పిట్టంత జయప్రదకు ఏమైనట్టు? ఎంత బలాన్నైనా అతి సులువుగా యీజీగా తీసుకోగలదు ఆడదన్నది!

కె. గౌరీ శంకర్—ఒంగోలు

శర్మాజీ! మరో పదిహేనేళ్ళలో మీలో జవసత్వాలు ఉడిగిపోతాయి. అప్పుడు పత్రికలో యీ పస వుండదు. కాగా కాగడా భావి సారధులు ఎవరు? మీరు లేకపోతే పత్రిక పడుకోవలసిందేనా? మీరు కేవలం వ్యక్తి ఆరాధనను పెంచేసుకుంటున్నారు. రానున్న ప్రమాదాన్ని గుర్తించగలరా?

గుర్తించి చెయ్యగలిగిందిలేదు. ఎంతో మంది మహానుభావులున్నారు రచనా రంగంలో. కాని మాటమీద మాట విసిరే ఒడుపు యీ కలానికే వుంది. ఆ ఒడుపే కాపాడిందింతకాలమూ! నా తర్వాత అంటారా-అది నాకెందుకు?!

ఆరిగెల బాబి....నడిపూడి

యువగాయకుడు రామకృష్ణ గురించి మీరు శ్రద్ధ తీసుకోకూడదు?

ఏం జరిగిందటాయనకు!

కె. ఎస్. రావు....రాజోలు

శర్మగారూ! ఇప్పుడు బయట పడుతుంది మీ సంగతి! 60 ఏళ్ళు దాటిన వాళ్ళకే లిక్కర్ పర్మిట్లు యిస్తుందట ప్రభుత్వం!?

మొన్నటిదాకా నలభై లోపు వాళ్ళకి మూడు యూనిట్లకే యిచ్చింది పర్మిట్టు. నాకూ మూడు యూనిట్లే. ఇప్పుడు కొత్తగా బైటపడేదేముంది గనుక! ఇప్పటి నాయకులూ ప్రభువులూ అందరూ 60 పైబడ్డ వాళ్లే గనుక సొంతానికి జాగ్రత్త పడ్డారు నిషేధం తమకు వర్తించకుండా!

చిల్లరకొట్టు చిట్టెమ్మ చూశారా? ఎలా వుంది చిట్టెమ్మ?

జయచిత్రలో నాకు చిల్లరకొట్టు కనిపించదు. అ విగ్రహం పెద్ద హోల్ సేల్ కొట్టు. కాగా యీ కారణంగా చిత్రం దెబ్బతినవచ్చు! నేను చూడలేదు!

Printed by M. Mallikarjuna Rao at Bhanodaya Printers, No. 18, 1st Cross Street, C.I.T. Nagar, Madras-35.
Editor: K. Kameswara Sarma. Phone: 442036. Publisher: DOCTOR Phone: 441316.

KAGADA 15-10-77 16 R. N. No. 8223/57 REGD. No. M. 7567. Re. 1

కాగడా

విజయనిర్మలతో అక్కినేని

మద్రాసుకు మానిక్‌రావుయాత్ర

జనతాసుందరికి డిమాండ్

సవేరా సుందరి ముందడుగు



వరుస పరాజయాలు: శోభన్ జవాబు